ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 26-07- 2026 | సంపుటి: 17, సంచిక: 113, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా

## లేఖను ఎక్స్‌లో ప్రధాని మోదీకి పంపిన ధర్మేంద్ర ప్రధాన్

### యువత ఆశయాలు, భావోద్వేగాలు, ఆకాంక్షలను గౌరవిస్తానని వెల్లడి

### రాజీనామా లేఖకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం - విద్యాశాఖ బాధ్యతలు ప్రహ్లాద్ జోషీకి



న్యూఢిల్లీ, జూలై 25: నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జన తా పార్టీ (సీజేపీ) నాయకత్వంలో వేలాదిమంది విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇది తనకు వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని ప్రధాన్ పేర్కొన్నారు. సీజేపీ ప్రతినిధులు కేంద్ర మంత్రులు జితేంద్రసింగ్, జేపీ నడ్డాతో మరో విడత చర్చలు జరపడానికి అరగంట ముందే ప్రధాన్ రాజీనామా చేశారు. ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. దీంతో ప్రస్తుతం పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ జోషీకి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రధాని మోదీ సూచనల మేరకు రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలిసింది. ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామాకు గల కారణాలను వివరణాత్మక లేఖలో పేర్కొన్నారు. 'నేను నాలుగు దశాబ్దాల కుపైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం అంకితభావంతో పనిచేస్తున్నాను.. బలమైన, సమ్మిళితమైన దూరదృష్టి గల విద్యా వ్యవస్థే ఒక బలమైన దేశానికి పునాది అని నేను ఎల్లప్పుడూ నమ్ముతాను.. దేశ యువత ఆకాంక్షలు, భావాలు, న్యాయమైన అంచనాలను నేను ఎల్లప్పుడూ గౌరవిస్తాను. దేశంలో యువతరం కలలను నెరవేర్చడం మనందరి రాజకీయ, సామాజిక జీవిత నైతిక సంకల్పం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో దేశానికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.. 2026 మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్షలో అవకతవకలు బయటపడ్డాయి.. భారత ప్రభు త్వం వెంటనే దీనిని సుమోటోగా స్వీకరించి, దర్యాప్తును సీబీఐకి నీట్ యూజీ ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయి. పేద కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన అనేక ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా విజయం సాధించారు. కానీ ఈ సమయంలో కూడా, బాధ్యతాయుతమైన పదవు ల్లో ఉన్నవారు

తరువాయి 2వ పేజీలో...



### చట్ట సభలకు పోటీ చేసే వయసు

# 21 ఏళ్లకు తగ్గించాలి

## జెన్ జీ వల్లే కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోదల్చుకోలేదు
- విద్యా శాఖ, ఐటీ శాఖల మంత్రులుగా జెన్ జీలే ఉండాలి
- క్యాండిల్ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 25 (ప్రజాకలం) : చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు మొదటివారంలో అసెంబ్లీ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే, ఎంపీగా పోటీచేసే వయసు 21ఏళ్లుగా ఉండాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని ప్రకటించారు. జంతర్ నుంచే జెన్ జీ పార్లమెంట్‌కు వెళ్లాలని, 58 ఇంచుల ఛాతీని ఓడించి, కేంద్ర విద్యాశాఖ మంత్రి తో రాజీనామా చేయించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోదల్చుకోలే దని స్పష్టం చేశారు. విద్యాశాఖ, ఐటీ శాఖల మంత్రులుగా జెన్‌జీలే ఉండాలని, ఈ సునామీ ఇంతటితో ఆగవద్దని సీఎం రేవంత్ పేర్కొ న్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీక్‌లకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్,

తరువాయి 2వ పేజీలో...

### ప్రధాన్ రాజీనామా

## విద్యార్థుల విజయం

**మోదీ సర్కార్‌కు ఇది మేల్కొలుపు**

**ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ**



ఢిల్లీ, జూలై 25 : మన విద్యా వ్యవస్థ ఎంతో గొప్పదని ప్రపంచమంతా పేరున్నా.. కొన్నేళ్లుగా అది దాడు లకు గురవుతోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. రాష్ట్రీ య స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) దొడ్డిదారిన చొరబడి విద్యా వ్యవస్థను చెరబట్టి నాశనం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఇందులో ప్రధాని మోదీ తప్పు ఎంత ఉందో ఆర్ఎస్ఎస్ పాత్ర కూడా అంతే ఉందని రాహుల్ ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం పెరగడంతో యువత ఆగ్రహంతో ఉందని, విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని కోరుకుంటుందన్నారు. శనివారం సా యంత్రం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయంగా పేర్కొన్నారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై హింస, పెల్లెట్‌గన్‌ల ప్రయోగం వంటి ఘటనలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశంతోనే జరిగాయని, అందుకు ఆయనే బాధ్యులని ఆరోపించారు. దేశ భవిష్యత్తు గా ఉన్న విద్యార్థులపై మన బలగాలే కాల్పులు జరపడాన్ని అంగీకరించబోమని రాహుల్ తేల్చిచెప్పారు. విద్యార్థులపై అణిచివేతపై, అమిత్ షా వైఖరిని పార్లమెంటులో ప్రశ్నిస్తామని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# ప్రాజెక్టులల్లో జల కల

## రోళ్లవాగు ప్రాజెక్టుకు షెట్టర్ల ఏర్పాటు

### అక్కపల్లి లిఫ్ట్ పనులు ఆరు నెలల్లో పూర్తి - నక్కలపేట వద్ద కొత్త లిఫ్ట్

### ధర్మపురి నియోజకవర్గ ఇరిగేషన్ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వెల్గటూర్ జులై 25, ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా, బీర్పూర్ మండలంలో గల "రోళ్ల వాగు ప్రాజెక్టు"కు ఆగస్టు 15ను లోపు షెట్టర్లను ఏర్పాటుచేసి ప్రాజెక్టులో నీటిని నిలువ చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శనివారం హైదరాబాదులో ధర్మపురినియోజకవర్గంలో గల ఇరిగేషన్ ప్రాజెక్టుల పై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గం లో గల ప్రాజెక్టుల పై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా అధికారులతో చర్చించి పలుకీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నిర్మిస్తున్న రోళ్ళవాగు ప్రాజెక్టు కు షెల్టర్లు బిగించి

తరువాయి 2వ పేజీలో...



## కలం కౌంటర్




కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా

## ప్రజాస్వామ్య విజయం

**- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

- విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం లొంగాల్సిందేనని ఉద్ఘాటన
- లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న కేంద్రానికి చెంపపెట్టు



ఖమ్మం జులై 25(ప్రజా కలం న్యూస్ ) కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం తప్పకుండా లొంగాల్సిందేనని ఆయన తేల్చిచెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు, భవిష్యత్తుతో ఆడుకున్న కార్పొరేట్-కాషాయ సర్కారుకు ఈ పరిణామం ఒక బలమైన చెంపపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ సువర్ణాక్షర విజయం దేశవ్యాప్తంగా ఉన్న పోరాట శ్రేణుల్లో నూతనోత్సాహాన్నినింపిందని పేర్కొంటూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

తరువాయి 2వ పేజీలో...

### అన్నారం దర్గాలో

ప్రజా కలం ప్రత్యేకం...

# భారీ కుంభకోణం

## అవినీతి అక్రమార్కుడికే మళ్లీ తలనీలాల టెండర్!



- రెండు సంవత్సరాల క్రితం రూ.60 లక్షల విలువైన తలనీలాలు మాయం..
- కలెక్టర్, వక్ఫ్ బోర్డు విచారణ నివేదికలను బేకాతర్ చేసిన అధికారులు..
- బహిరంగ వేలం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా మూడేళ్ల టెండర్ కరారు..
- ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు స్పందించాలని ప్రజల డిమాండ్

2

# ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

**-ప్రభుత్వ విప్ విజయరమణరావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**-నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,జూలై 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సూపర్ ఎల్‌నినో పరిస్థితులు,జిల్లాలో భూగర్భ జలాలు సుమారు 2.5 మీటర్ల మేర తగ్గడం,చెరువుల్లో కేవలం 15-20 శాతం నీరు మాత్రమే అందుబాటులో ఉండడాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా కందులు,మొక్కజొన్న,ఆయిల్‌పామ్,చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను నివారించుకోవాలని

తరువాయి 2వ పేజీలో...

### నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రి

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

మొదటి పేజీ తరువాయి...

చాలా మంది విద్యార్థులను తప్పుదోవ పట్టించడానికి అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించారు. ఇది నన్ను చాలా బాధపెట్టింది' అని ప్రధాన్ తెలిపారు. 'మన ప్రజాస్వామ్యంపై నాకు ఎల్లప్పుడూ అచంచలమైన నమ్మకం ఉంది.. యువత ఆకాంక్షలు, కలలు, అంచనాలను నేను ఎల్లప్పుడూ గౌరవిస్తాను. వారు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, నవ, వికసిత భారత్ నిర్మాతలు.. భవిష్యత్ శిల్పులు కూడా.. గత 10రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు చూసి నా మన సు బాధించింది.. ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విష యం కాదు. యువశక్తే ఈ దేశానికి అసలైన బలం.. యువశక్తిని గందరగోళం అనే కుట్ర లో చిక్కుకోనివ్వం.. ఇదే నా సంకల్పం' అని అన్నారు.

**మోదీకి కృతజ్ఞతలు..** 'జంతర్ మంతర్ వద్ద, దేశంలో నెలకొన్న ఈ పరిస్థితిని దేశవ్యతిరేక శక్తులు సద్వినియోగం చేసుకోకుండా, దేశ ఐక్యత నిలిచి ఉండేలా, భారత్‌లోని ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా చట్టపరమైన చిక్కుల్లో పడకుండా, మన పిల్లలు చదువుపై సమయాన్ని వెచ్చించి కెరీర్‌ను నిర్మించుకోవడంపై దృష్టి పెట్టాలనే ఆలోచనతో నేను నా రాజీనామా లేఖను గౌరవనీయ ప్రధానమంత్రి మోదీకి పంపాను' అని ప్రధాన్ చెప్పారు. మోదీ మా ర్గదర్శకత్వం, విశ్వాసం, నిరంతర సహకారానికి నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తె లుపుతున్నాను. అలాగే, క్యాబినెట్‌లోని సహచరులు, మంత్రిత్వ శాఖల అధికారులు, ఉ ద్యోగులు, నాతో కలిసి పనిచేసే భాగ్యం ల భించిన వారందరికీ నా కృతజ్ఞతలు. దేశసేవ నా జీవితంలో అత్యున్నత ప్రాధాన్యత. దీనికోసం నేను ఎల్లప్పుడూ అంకితభావంతో ఉంటా.. జగన్నాథస్వామి ఆశీస్సులతో భవిష్యత్‌లో భారత్‌మాత, ఒడిశా ప్రజలు, దేశ యువత ఆకాంక్షల నెరవేర్చడానికి నన్ను నేను సాధ్యమైన రీతిలో మలుచుకుంటాను' అని ప్రధాన్ తన లేఖలో పేర్కొన్నారు.

**నా దీక్ష స్వచ్ఛమైనది: వాంగ్‌చుక్**

తాను చేసిన దీక్ష స్వచ్ఛమైందని నిరూపించుకునేందుకు ధృవపత్రం (సర్టిఫికెట్) అవసరం లేదని అని పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. వాంగ్‌చుక్ కేంద్రమంత్రుల సమక్షంలో దీక్ష విరమించిన నేపథ్యంలో డీల్ కుదిరిందంటూ పలువురు విమర్శించడంపై వాంగ్‌చుక్ ఖండిస్తూ, ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం ఓ వీడియోను సామాజిక మాధ్యమం వేదికగా విడుదల చేశారు. దీక్ష విరమించినప్పటి నుంచి తనకు అనేక మంది ఫోన్ చేశారని, పలు సందేహాలను వ్యక్తం చేశారని అన్నారు. బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే ఎవరైనా 26 రోజులపాటు తమ ప్రాణాలను ఫణం గా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తారా? అని ప్రశ్నించారు. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా? అని కౌంటర్ ఇచ్చారు. విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది ముఖ్యమైన విషయమేనని, అదే సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే తనకు అ త్యంత ప్రాధాన్యతా అంశమన్నారు. అం దుకే కేంద్రంతో చర్చల సమయంలో రాజీనామా గురించి డిమాండ్ చేయలేదన్నారు. ప్రజలు, విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నప్పుడు రాజీనామా అంశం తేల్చకుండా కేంద్రం ఎక్కువకాలం నాన్చలేదన్నారు. మంత్రి రాజీనామా చేస్తారని తనకు ముం దే తెలుసన్నారు. సఫ్దర్ జంగ్ ఆసుపత్రి తనకు జైలులా అనిపించిందని, ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారని, బోలెడు ఆంక్ష లు విధించారని, దీంతో కనీసం గది నుం చి బయటికి కూడా రాలేక, ఎవరినీ కలవలేకపోయానన్నారు. తన భార్య గీతాంజలి పిటిషన్‌తో మేదాంత ఆసుపత్రికి తరలించారని అన్నారు.

## చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి...

అజారుద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జంతర్ మంతర్ నుంచి జెన్ జీ పార్లమెంటుకు వెళ్లాలని ఆకాంక్షించారు. రాజీవ్‌గాంధీ 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు 21 యేళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని తెలిపారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు రావడం వెనుక రాజీవ్‌గాంధీ ఉన్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థలు, శాసన సభ, లోక్ సభలు ప్రధానమైన చట్ట సభలని, మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు 73, 74 రాజ్యాంగ సవరణ తీసుకువచ్చి స్థానిక సంస్థల్లో పోటీ చేయ డానికి 21 ఏళ్లకు తగ్గించారని చెప్పారు. 21 యేళ్లకు ఒక సోదరిమణి త్రివేంద్రం మేయర్ అయ్యారని, సివిల్ సర్వీస్‌కు అర్హత 21 ఏళ్లు మాత్రమే అని తెలిపారు. 21 ఏళ్లకు మన తెలుగమ్మాయి శ్రీలక్ష్మి ఐఏఎస్ సాధించిందని, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య 22 ఏళ్లకు ఐఏఎస్ సాధించిందని, 32 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్ సాధించారని వెల్లడించారు. అసెంబ్లీకి పోటీ చేయడానికి మన దేశంలో 25 ఏళ్లు, రాజ్యసభకు 30 ఏళ్ల అర్హత పెట్టారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జర్మనీ, బ్రిటన్ లాంటి దేశాల్లో 18 ఏళ్లకే పోటీ చేసే హక్కు కల్పించారని, సింగపూర్‌లో 21ఏళ్ల కే పోటీ చేసి, ప్రధాన మంత్రి కావొచ్చని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో చేసి పంపే తీర్మానం పార్లమెంటులో రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే నాయకత్వంలో ఈ బిల్లును ఆమోదిం చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**మా ఖాతాలో వేసుకోదల్చుకోలేదు..**

యువ మిత్రులు, జెన్ జీ అన్నదమ్ముళ్ల మొఖాల్లో విజయ దరహాసం 'నాకు కనిపిస్తోంది' అని, కానీ ఇది సరిపోదన్నారు. జన్ జీ యువత 58 ఇంచుల ఛాతీని ఓడించి విద్యా శాఖ మంత్రి రాజీనామా వరకు తెచ్చారని అభినందించారు. నీట్ పరీక్ష పత్రాలు లీక్ కావడంతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదని, పోరాటంలో విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షా నిర్వహణలో విఫలం కావడం వల్ల అనేక మంది విద్యార్థుల నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, ఎంపీలు సభలో మరింత ఎక్కువ గళం ఎత్తుతారని తెలిపారు. విద్యార్థులపైన పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్, ఇందిరమ్మ సాక్షిగా వేలాది మంది జన్‌జీ యువత ఇక్కడికి తరలివచ్చారని చెప్పారు. ఇక్కడికి వచ్చిన వారంతా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాదని చెప్పారు. భారతదేశ యువత సాధించిన విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో రాసుకోదల్చుకోలేదని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జన్‌జీ పోరాట ఫలితమని స్పష్టం చేశారు. పోరాటానికి ప్రధాని మోదీ తలవంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని, ఈ విజయం మీదని ప్రశంసించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సరిపెట్టుకోకుండా అక్రమ కేసులను తొలగించడానికి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు సాయం కోసం ఈ ర్యాలీ చేపట్టామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, మోదీ వైఫల్యాల పైన పోరాడుతామని వేలాది మంది అంబేద్కర్ సాక్షిగా వచ్చారని తెలిపారు. ప్రజాస్వామిక వాదులంతా దిక్కులు పిక్కటిల్లేలా యువతకు మద్దతు ఇచ్చారని ప్రశంసించారు. జన్ జీ యువత విద్యాశాఖ, ఐటీ శాఖల మంత్రులుగా ఉంటే దేశం ముందుకు పోతుందని ఆకాంక్షించారు. కేంద్రంలో కూడా విద్యా మంత్రిగా జన్ జీ కి అవకాశం కల్పించడానికి తాను రాహుల్ గాంధీ, ఇండియా కూటమితో మాట్లాడుతానని స్పష్టం చేశారు. ప్రపంచానికి జన్ జీ గళం వినిపించాలని, ఆ దిశగా మేం పనిచేస్తామన్నారు. పార్లమెంటులో ఒక్క శాతం లోపే జన్ జీ ప్రాతినిధ్యం ఉందని, ముప్పు శాతం ఉన్న జెన్ జీలకు చట్టసభల్లో అవకాశం కల్పించాల్సి ఉందన్నారు. మోదీని, కేంద్రాన్ని గుండె ధైర్యంతో ఎదిరించారని, లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని అభినందించారు. ఈ సునామీ ఇంతటితో ఆగవద్దని పిలుపునిచ్చారు.

**మార్పు తెలంగాణ నుంచే: పీసీసీ చీఫ్**

విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచనందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ చరిష్మా తగ్గిందన్నారు. మోదీ చర్యలను ప్రపంచం ఖండించిందని విమర్శించారు. జెన్ జీ యువతకు చట్ట సభల్లో ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. 21 ఏళ్లకే చట్ట సభల్లో అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా ప్రజాస్వామ్య విజయం

మొదటి పేజీ తరువాయి...

**రాహుల్ గాంధీ డిమాండ్ ను పెడచెవిన పెట్టారు..**

గత పార్లమెంట్ సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ జరగాలని లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గట్టిగా డిమాండ్ చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి తప్పు జరగనట్లుగా అహంభావంతో వ్యవహరించిందని ఎంపీ రఘురాం రెడ్డి మండిపడ్డారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఆందోళనలు చేపట్టినా, రాహుల్ గాంధీ స్వయంగా ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నా నిర్వహించినా... కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రతిపక్షాలు, ప్రజల డిమాండ్లను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఎట్టకేలకు విద్యార్థులు, రాహుల్ గాంధీ సంయుక్త పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ తొలిసారిగా దిగివచ్చి రాజీనామాను స్వీకరించాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. కేవలం రాజీనామాతో సరిపోదు.. సమగ్ర చర్చ జరగాలి కేవలం కేంద్ర మంత్రి రాజీనామాతో ఈ సమస్యకు పూర్తి పరిష్కారం లభించదని, దీనిపై పార్లమెంట్‌లో లోతుగా చర్చ జరగాలని ఎంపీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలన్నింటినీ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా అహంభావాన్ని వీడి ప్రతిపక్ష పార్టీలకు, ప్రజల ఆకాంక్షలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని రఘురాం రెడ్డి హితవు పలికారు.

## ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైతులకు పిలుపునిచ్చారు.శనివారం ఓదెల మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి,జలసిరి పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు.కాళేశ్వరం నీటిపై అపోహలను నమ్మవద్దని,ఒక ఎకరం వరికి వాడే నీటితో నాలుగు ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేయవచ్చని,కందులకు మార్కెట్లో క్వింటాల్‌కు రూ.10 వేల వరకు ధర లభిస్తోందని తెలిపారు.జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి మొదటి దశలో 23 గ్రామాల్లో ఆధునిక సాంకేతికతతో భూ పునఃసర్వే చేపడుతున్నామని కలెక్టర్ వెల్లడించగా,రాష్ట్రంలో విద్యాశాఖలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని మరియు రూ.53 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి రెండు నెలల్లో అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీరాములు,తహసిల్దార్ వనజ,ఎంపీడీవో అనిల్ రెడ్డి,పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

### ప్రధాన్ రాజీనామా

## విద్యార్థుల విజయం

మొదటి పేజీ తరువాయి...

ప్రధాన్ రాజీనా మా.. అవినీతికి, విద్యా వ్యవస్థ విధ్వంసా నికి ప్రతీక అని, ఆయన తప్పుకోవడం మం చిదేనన్నారు. విద్యార్థుల డిమాండ్లు ఇంకా పూర్తిగా నెరవేరలేదన్నారు. విద్యార్థులపై దాడిచేసిన వ్యక్తులు, అమలుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఇది భారత విద్యార్థుల నుంచి, ప్రతిపక్షం నుంచి వస్తున్న వార్నింగ్. ఇప్పటి వర కు మీరు దేశాన్ని నడిపిన తీరులోనే ఇకపై నడపలేరు. ఇది మీ వ్యక్తిగత అంశం కాదు. ఇది మీ సొంత ఆస్తి కాదు. ఈ దేశం భారత ప్రజలది. భారత రాజ్యాంగానిది' అని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులకు రాహుల్ అభినందనలు తెలిపారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థుల విజయం మోదీ సర్కార్‌కు మేలుకొలుపు అని, భారతీయ విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఇకనైనా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షల వ్యవస్థలో మా ర్పులు చేస్తూ తీసుకొచ్చే బిల్లులపై విపక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. దేశంలో ఉద్యోగాల సృష్టి, విద్యా వ్యవస్థ, సంస్థలు, మీడియా వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. దీనివల్ల ఆర్థిక సంక్షోభం తలెత్తుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

**తప్పు చేస్తే తలవంచాల్సిందే**

**- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

విద్యా వ్యవస్థను సరిదిద్దడం కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత ధైర్యంగా పోరాడారు. నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎన్నో కుటుంబాలు తమ పిల్లలను కోల్పోయాయి. యువత తరఫున ప్రతిపక్షాలు పార్లమెంట్ అధికార పక్షాన్ని ప్రశ్నించి విజయం సాధించాయి. ఏ ప్రభుత్వమైనా తప్పు జరిగితే ప్రజల ముందు తలవంచాల్సిందే.

# ప్రాజెక్టులల్లో జల కల

మొదటి పేజీ తరువాయి...

0.25 టీఎంసీల నీటిని నిలువ చేయాలని, ప్రాజెక్టు కాలువల పూడికతీత పనులకు సంబందించిన అంచనాలను తయారు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ధర్మపురి మండలంలో గల అక్కపల్లి చెరువు లిఫ్ట్ పనులు ఆరు నెలల లోపు పూర్తి చేయాలని, 2027 జనవరి చివరి కల్లా అక్కపల్లి ఎత్తిపోతల పథకం నుండి రైతులకు నీటిని అందించే విధంగా పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వెల్గటూర్ మండలంలోని జంగల్ నాల ప్రాజెక్టు అభివృద్ధి పనులు, గొల్లపల్లి మండలం యశ్వంత రావుపేట మరియు రంగధామునిపల్లి చెరువు పూడిక తీసివేత పనులకుసంబందించిన అంచనాలు తయారు చేయాలని ఇద్దరు మంత్రులు అధికారులకు సూచించారు .అదేవిదంగా ధర్మపురి మండలంలోని నక్కలపేట గ్రామంలో నూతనంగా ఓ లిఫ్ట్ ను ఏర్పాటుచేసి సాగునీటిని అందించనున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి అధికారులను ఆదేశించారు.

సాగునీటి ప్రాజెక్టులకు పూర్తి చేస్తాం.. మంత్రి అడ్లూరి..

ధర్మపురి నియోజకవర్గంలోని రైతులకు కావాల్సిన సాగునీటి ప్రాజెక్టులన్నింటిని సకాలంలో పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు .

### ఇందిరమ్మ టవర్స్‌పై సందేహాల నివృత్తికి

## కాల్‌సెంటర్ హెల్ప్‌లైన్ ఏర్పాటు

**040-24603572 ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి - యూపిఐ ద్వారానే రూ.10వేల ఇండి చెల్లించాలి ఇల్లు రాకపోతే అదే ఖాతాకు తిరిగి చెల్లిస్తాం - దరఖాస్తు సమయంలో ఎలాంటి పత్రాల సమర్పణ అవసరం లేదు ఆధార్ ఒక్కటి చాలు - పదేళ్లు క్యూర్ పరిధిలో నివాసం ఉన్నవారు అర్హులు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్, జూలై 25 : హైదరాబాద్ మహానగరంలోని పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు నగర నడిబొడ్డున గౌరవప్రదమైన సొంతింటిని అందించాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువస్తూ ప్రజా ప్రభుత్వం క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఁ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ పథకంపై ప్రజల్లో ఎలాంటి గందరగోళం, అపోహలు లేకుండా దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపులు, కేటాయింపు విధానం తదితర అంశాలపై పూర్తి సమాచారం అందించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ హెల్ప్‌లైన్‌ను శనివారం హౌసింగ్ బోర్డు కార్యాలయంలో మంత్రి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా 040-24603572 నంబర్‌కు ఉదయం 9 గంటల నుంచి సాయింత్రం 6గంటలమధ్య ఫోన్ చేసి అధికారిక సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం తెలుగు , హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో సమాచారం తెలియజేయడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం నుంచి సరైన సమాచారం అందించేందుకు ఈ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.

క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా తొలివిడతలో 16 నియోజకవర్గాలలో 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఏ నియోజకవర్గానికి చెందిన ప్రజలు అదే నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రిగారు సూచించారు. దరఖాస్తు దారులు ఎలాంటి విష ప్రచారాలను నమ్మకూడదని మీ సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్,వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

హైదరాబాద్ క్యూర్ ఏరియా ప్రాంతంలో నివసిస్తున్న అల్పాదాయ వర్గాల కుటుంబాల కోసం ఈ పథకాన్ని రూపొందించామని కుటుంబ వార్షిక ఆదాయం ?6.00 లక్షల వరకు ఉండాలి. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించబడుతుందని అర్హత కలిగిన కుటుంబానికి ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయించబడుతుందన్నారు. అందిన దరఖాస్తులను డిజిటల్ విధానంలో పరిశీలించడంతో పాటు, క్షేత్రస్థాయి పరిశీలన మరియు సమగ్ర ధృవీకరణ నిర్వహిస్తామన్నారు. నిర్మిస్తున్న ఫ్లాట్ల సంఖ్య కంటే అర్హులైన దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉంటే, పారదర్శకమైన విధానంలో లాటరీ ద్వారా ఇండ్లను కేటాయిస్తామన్నారు. దరఖాస్తుదారు క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివాసం ఉండాలని, దరఖాస్తుదారు లేదా కుటుంబానికి ఓ ఆర్ ఆర్, క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ఫ్లాట్ లేదా ప్లాట్ ఉండకూడదని, ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయింపు ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసే సమయంలో ఆధార్ నెంబర్ తెలియజేస్తే సరిపోతుందని ,కుల, జీత భత్యాల ధృవీకరణ పత్రాలను అప్ లోడ్ చేయాల్సిన అవసరం లేదని లాటరీ సమయంలో వీటిని సమర్పించవచ్చునని తెలిపారు. దరఖాస్తు సమయంలో 10 వేల రూపాయిల చెల్లింపునకు యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్‌ను మాత్రమే ఉపయోగించాలని, ఒక వేళ ఇల్లు మంజూరు కాకపోతే తిరిగి అదే ఖాతాకు ఆ మొత్తం వాపసు అవుతుందన్నారు. పరిశీలన, కేటాయింపు, వాపసు తదితర సమాచారం పూర్తయ్యేవరకు మీసేవ రశీదు, చెల్లింపు రశీదు, దరఖాస్తు సంఖ్య, మొబైల్‌నెంబర్‌లను యాక్టివ్‌గా ఉంచుకోవాలని మంత్రి గారు సూచించారు.

### అన్నారం దర్గాలో

ప్రజా కలం ప్రత్యేకం..

# భారీ కుంభకోణం

**అవినీతి అక్రమార్కుడికే మళ్లీ తలనీలాల టెండర్!**





- రెండు సంవత్సరాల క్రితం రూ.60 లక్షల విలువైన తలనీలాలు మాయం..
- కలెక్టర్, వక్ఫ్ బోర్డు విచారణ నివేదికలను బేకాతర్ చేసిన అధికారులు..
- బహిరంగ వేలం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా మూడేళ్ల టెండర్ కరారు..
- ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు స్పందించాలని ప్రజల డిమాండ్

(వరంగల్/పర్వతగిరి)జూలై 25, ప్రజాకలం ప్రతినిధి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం హజరత్ యాకూబ్ షా వలి బాబా దర్గాలో భారీ అవినీతి అక్రమాలు వెలుగుచూశాయి. గత రెండేళ్ల క్రితం నుండి సుమారు 60 లక్షల రూపాయల విలువైన భక్తుల తలనీలాలను గుట్టుచప్పుడు కాకుండా మాయం చేసి అమ్ముకున్న వ్యక్తికే, రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు తిరిగి మూడేళ్ల పాటు టెండర్‌ను దారాదత్తం చేయడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.

**కలెక్టర్ విచారణను సైతం పక్కనబెట్టి..!**

నిబంధనల ప్రకారం దర్గా తలనీలాల సేకరణ టెండర్‌ను హైదరాబాద్‌లోని వక్ఫ్ బోర్డు కార్యాలయం ద్వారా బహిరంగ వేలం వేసి కేటాయించాల్సి ఉంటుంది. అయితే గత రెండు సంవత్సరాలుగా అన్నారం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎలాంటి అధికారిక టెండర్ లేకుండానే దర్గాలోని తలనీలాలను సేకరించి, సుమారు రూ. 60 లక్షల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాడు. ఈ అక్రమాలపై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విచారణ చేపట్టారు. దర్గాలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు నిర్ధారిస్తూ కలెక్టర్ రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నివేదిక కూడా పంపారు. అంతేకాకుండా, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, దర్గా సూపరింటెండెంట్ ముంతాజ్ హుస్సేన్‌లు సైతం సదరు వ్యక్తి రెండేళ్ల పాటు అక్రమంగా తలనీలాలను తరలించినట్లు రాతపూర్వకంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓకు నివేదించారు. ఇంతటి స్పష్టమైన ఆధారాలు, నివేదికలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు సదరు అక్రమార్కుడిపై చర్యలు తీసుకోకపోగా, అతనికే వత్తాసు పలకడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**గుట్టుగా మూడేళ్ల టెండర్ కరారు.!**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అదే వ్యక్తికి ఈ ఏడాది (2026) నుండి మరో మూడు సంవత్సరాల పాటు తలనీలాల టెండర్‌ను కట్టబెట్టడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బహిరంగ వేలం నిర్వహించకుండా, నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా టెండర్ పత్రాలు రాసివ్వడంపై మైనారిటీ వర్గాలు మండిపడుతున్నాయి. కొందరు స్వార్థపరులైన అధికారుల మూలంగా వక్ఫ్ బోర్డు ప్రతిష్ట పూర్తిగా మసకబారుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణమే టెండర్ రద్దు చేయాలి: గ్రామస్తుల డిమాండ్**

ఈ అక్రమ టెండర్ వ్యవహారంపై వరంగల్ జిల్లా కలెక్టర్, వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈఓ, స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తక్షణమే స్పందించాలని ముస్లిం మైనారిటీ నాయకులు, అన్నారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత రెండేళ్లుగా సదరు వ్యక్తి దర్గా నుండి మాయం చేసిన రూ. 60 లక్షల సొమ్మును రికవరీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టిన నూతన టెండర్‌ను రద్దు చేసి, వెంటనే పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# గురుకుల పాఠశాలలో సందర్శన ఉప వైద్యాధికారి



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) వెంకట్రావుపేట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానం, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.అలాగే, చేతులు శుభ్రంగా కడుక్కోవాల్సిన సరైన పద్ధతులను (హ్యాండ్ వాష్ టెక్నిక్స్) విద్యార్థినులకు ప్రదర్శించి, భోజనానికి ముందు మరియు మరుగుదొడ్డి వినియోగం అనంతరం తప్పనిసరిగా చేతులు కడుక్కోవడం వల్ల అనేక అంటువ్యాధులను నివారించవచ్చని వివరించారు.ఈ తనిఖీలో భాగంగా మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డితో కలిసి పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి పాఠశాల యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యవంతమైన విద్యార్థులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తారని ముస్కు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్సై చిరంజీవి సస్పెన్షన్‌పై పునరాలోచన చేయాలి

## - ఎస్సీ, ఎస్టీ కౌన్సిలర్లు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) మెట్‌పల్లి పట్టణంలో జరిగిన హత్య కేసు నేపథ్యంలో కోరుట్ల ఎస్సై చిరంజీవిపై విధించిన సస్పెన్షన్ వేటును పునరాలోచించాలని జగిత్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ కౌన్సిలర్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హత్య కేసులో బాధిత మహిళ కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయడంతో పాటు నేరానికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ కేసులో ఎస్సై చిరంజీవిని బాధ్యుడిగా చేసి సస్పెండ్ చేయడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఎస్సై చిరంజీవి విధుల నిర్వహణలో ఎప్పుడూ జాప్యం చేయరని, ఆయన పనిచేసిన ప్రతి ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుమాల రాజ్‌కుమార్, బత్తుల నరేశ్, గుడికందుల, అజయ్, అంగడి పురుషోత్తం, పందిరి రమేశ్, బంగారుకాళ్ల కిషోర్, నాయకులు కాశవత్రి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న సేవలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

## రాష్ట్ర సుభిక్షం.. రైతులకు సమృద్ధి పంటల కోసం ప్రత్యేక పూజలు - బక్కి వెంకటయ్య



జగిత్యాల ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు బాగా పండాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పర్యటనలో భాగంగా కొండగట్టు హరిత హోటల్‌కు చేరుకున్న ఆయనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ ఆలయానికి చేరుకోగా, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు దీక్షలు చేపట్టి కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఈ క్షేత్రం ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డీఎస్పీ రాములు, ఎస్సీ-ఎస్టీ కమిషన్ సభ్యులు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, డీపీఆర్ఓ వి. శ్రీధర్, తహసీల్దార్, ఈవో అంజనా రెడ్డి, ఆలయ అధికారులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

పెద్దపల్లి, జూలై 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ



విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి,తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విజయ రమణారావు కు మంత్రి హోదా రావడం చాలా సంతోషకరమని,ఇది తమ ప్రాంతానికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదురి శ్రీనివాస్, పోరండ్ల స్వామి,జూలపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అమరగాని సాయిగౌడ్,ఆవుల సంతోష్ యాదవ్,నెరువట్ల మహేందర్,కుసి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై చిరంజీవిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## - అంబేద్కర్ యువజన సంఘాలు

## - తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) : కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దళిత అధికారి ఎం. చిరంజీవిని సమగ్ర విచారణ లేకుండానే సస్పెండ్ చేయడం అన్యాయమని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం సమర్పించారు.శనివారం కోరుట్లకు వచ్చిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి, ఎస్సై ఎం. చిరంజీవిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల మెట్‌పల్లిలో హత్యకు గురైన కర్రె సునీత కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందనే ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని తెలిపారు. ఆమెను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా కసుల గంగారెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టకుండా, దళిత అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎం. చిరంజీవిపై చర్యలు తీసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. అసలు ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ఎలాంటి తప్పు నిరూపితం కాకముందే సస్పెన్షన్ విధించడం న్యాయసమ్మతం కాదన్నారు.ఎస్సై ఎం. చిరంజీవిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అలాగే బాధితురాలు కర్రె సునీత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కసుల గంగారెడ్డిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, వుయ్యాల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జర్నలిస్టు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్‌పల్లి లక్ష్మణ్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్, మాల--మాదిగ కుల సంఘాల నాయకులు పసుల కృష్ణప్రసాద్, శనిగారపు రాజేశ్, బలిజ రాజశేఖర్, పసులు చిన్నయ్య, మోర్తాడ్ రాజశేఖర్, సామల్ల వేణు, సత్యం, నారాయణ పాల్గొన్నారు.

## చింతలపేట హత్య బాధిత కుటుంబానికి

# న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య - బాధిత కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం పరిహారం, అన్ని ప్రభుత్వ సహాయాలు అందించాలి





మెట్ పల్లి రూరల్, జూలై 25:(ప్రజా కలం);మెట్ పల్లి మండలం చింతలపేట గ్రామంలో హత్యకు గురైన బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని, నిందితులకు చట్టప్రకారం జీవిత ఖైదు పడేలా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామంలో హత్యకు గురైన కర్రె సునీత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఈ హత్య అత్యంత దారుణమైనదని, సభ్య సమాజం మొత్తం ఇటువంటి ఘటనలను ఖండించాలని అన్నారు. పరువు హత్యలు జుగుప్సాకరమైనవని, సమాజంలో ఇటువంటి ఘటనలకు ఏమాత్రం తావు ఉండకూడదని పేర్కొన్నారు.అనంతరం హత్య కేసు దర్యాప్తు పురోగతిపై సంబంధిత పోలీసు, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టి నిందితులకు జీవిత ఖైదు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోకుండా, వారికి జీవిత ఖైదు పడే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఈ కేసును పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. బాధితురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని, వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం, పునరావాసం, ఇతర ప్రభుత్వ సహాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత వారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ , సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.4,12,500 పరిహారం అందజేశారని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం ప్రకారం మిగిలిన పరిహారం కూడా విడుదల చేయడంతో పాటు బాధితురాలి పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నిబంధనల మేరకు సహాయం, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం తరఫున అందాల్సిన ఇతర అన్ని సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనంతరం క్షేత్ర పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, మెట్పల్లి లోనీ విధిత్ రెడ్డి గార్డెన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, ఆర్.డి.ఓ. నరసింహారావు, డీఎస్పీ రాములు ,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, ప్రవీణ్, నీలాదేవి, రాంబాబు, శంకర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఈడి ఎస్సీకార్పొరేషన్ కిషోర్, తాశీల్దార్ నీతా,స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే భూ సర్వే కాలేదు

## - ఇబ్రహింపట్నం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాశీరెడ్డి భాస్కర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జులై 25( ప్రజా కలం ప్రతినిధి )

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం,అలసత్వం కారణంగానే పలువురు రైతుల భూముల సర్వేలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాశీరెడ్డి భాస్కర్ రెడ్డి విమర్శించారు.శనివారం మండలంలోని అమ్మకపేట గ్రామంలో నిర్వహించిన భూ సర్వే గ్రామసభలో తహశీల్దార్ వరప్రసాద్ సమక్షంలో మాట్లాడుతూ సర్వే నంబర్లు 48, 49లో జిల్లపల్లి రాజయ్యకు చెందిన 2 ఎకరాల 10 గుంటల భూమి సర్వే కోసం 2023 సంవత్సరం నుంచే మండల సర్వే కార్యాలయం, డివిజన్ సర్వే కార్యాలయాలకు పలుమార్లు దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. భూమి సర్వే నిర్వహించాలని పలుమార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసినా, చలానాలు చెల్లించినా ఫలితం లేకుండా పోయిందని,రైతులు తమ భూముల హక్కులను కాపాడుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. భూమి సర్వే ఆలస్యం కావడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూ వివాదాలు పెరిగి సాగు పనులపై కూడా ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి వేగంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని భాస్కర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు నిర్ధారించడంతో పాటు భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

ఇప్పటికైనా అధికారులు పెండింగ్‌లో ఉన్న సర్వే దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని, రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. గ్రామస్థుల సమక్షంలో జరిగిన ఈ గ్రామసభలో పలువురు రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

## - ఖుతుబోద్దీన్ పాషా



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశంలోని విద్యార్థులు, విద్యావేత్తలు సాధించిన ఘన విజయమని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతున్న తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ విద్యార్థి సంఘాలు చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే కేంద్ర మంత్రి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అయినా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పోటీ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఖుతుబోద్దీన్ పాషా డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భవన నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) మెట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించిన కలెక్టర్, పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మెట్‌పల్లి మండలం అమ్మక్కపేట అర్బన్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించారు. పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ పరిశీలనలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో నీత, తహసీల్దార్, ఎంపీడీవో, వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి..

## లిధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి




వెల్గటూర్ జులై 25, ప్రజాకలం ప్రతినిధి :

నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం తప్పని సరి అవసరమని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు శనివారం జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండల కేంద్రంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, పోలీసులతో కలిసి "సీసీ కెమెరా"లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పురుషోత్తంరెడ్డి సూచనలతో నేర నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వెల్గటూర్ లో పలు చోట్ల సీసీ కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ప్రతి వాణిజ్య, వ్యాపార సంస్థల నిర్వాహకులు వారి దుకాణాల ఎదుట రహదారులు స్పష్టంగా కనిపించేలా నాణ్యమైన సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నేరస్థులను త్వరితగతిన గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వెల్గటూర్ లో వెంకటసాయి ట్రేడర్స్ వారు సహకరించగా అక్కడ దుకాణం ఎదుట రహదారి స్పష్టంగా కనిపించే విధంగా రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.పోలీస్ శాఖ చేపడుతున్న "నేను సైతం" కార్యక్రమానికి ప్రజలు కూడా సహకరించి తమ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు దుస్తుల అందజేత

## దుస్తులను పంపిణీ చేసిన వీడీసీ చైర్మన్ మల్యాల సుభాష్ గౌడ్




కమ్మర్ ల్లి జూలై 25 : ( ప్రజా కలం ప్రతినిధి )

కమ్మర్ పల్లి వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారుల కు క్రీడా దుస్తులను విడిసి చైర్మన్ మల్యాల సుభాష్ గౌడ్ తన సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వీడిసి చైర్మన్ మల్యాల సుభాష్ గౌడ్, మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. నిజామాబాద్ లో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యం లో జరుగుతున్న వాలీబాల్ క్రీడల్లో కమ్మర్ పల్లి క్రీడాకారులు పాల్గొనను న్నట్లు తెలిపారు. గతం లో రెండు సార్లు నిజామాబాదు లో జరిగిన వాలీబాల్ క్రీడల్లో కమ్మర్ పల్లి క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గెలుచుకొని విజయం సాధించారు. నిజామాబాదు లో జరిగే వాలీబాల్ క్రీడల్లో విజయం సాధించి కోయంబత్తూర్ లో జరిగే ఫైనల్ మ్యాచ్ కు క్రీడాకారులు వెళ్లేందుకు పూర్తి ఖర్చులను విడిసి చైర్మన్ మల్యాల సుభాష్ గౌడ్ తన సొంత ఖర్చులతో పంపిస్తానని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గెలుపొందలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజా కలం

ఆదివారం, జూలై 26, 2026

# కాంగ్రెస్ పార్టీకి నీట్ బూస్ట్

జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. నీట్ పేపర్ లీకేజీ ఉదంతంపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు, ఢిల్లీలో జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ లోక్‌సభలో విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ చేపట్టిన మెరుపు ధర్నా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలపై జరిగిన దాడులు ఆ పార్టీకి రాజకీయంగా సానుభూతిని తెచ్చిపెడుతున్నాయనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈ పరిణామాలు జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పునరుజ్జీవ ప్రయత్నాలకు ఊతమిస్తాయా అన్న కోణంపైనా విస్తృత చర్చ జరుగుతోంది దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్. అయితే ఇదంతా గతం, ఇప్పుడు పరిస్థితి వేరు. గతం ఒక ఘన చరిత్ర అన్నట్లుగానే కొన్నాళ్లుగా కాంగ్రెస్ పరిస్థితి తయారైంది. అయితే ఇప్పుడు పరిస్థితులు కుదటపడుతున్న వాతావరణం కనిపిస్తోందని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. 2014లో కేంద్రంలో అధికారం కోల్పోయి, ఆ తర్వాత వరుసగా జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వైఫల్యంతో కాంగ్రెస్ పార్టీ కుదేలైంది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కనీస ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అయితే గత పార్లమెంటు ఎన్నికల్లో 99 సీట్లతో ప్రతిపక్షంగా నిరూపించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు అధికార ఎన్డీఏ, మరీ ముఖ్యంగా బీజేపీపై వెన్నుచూపని పోరాటం చేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది. లోక్ సభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు సరికొత్త పంథాతో రాజకీయం చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. జాతీయ పార్టీగా ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ మిగిలిన విపక్షాలను కలుపుకుని పోవడంలో గతం కంటే మెరుగైన విధంగా పనిచేస్తోందని అంటున్నారు. కాకపోతే ఆయా పార్టీలు స్థానిక పరిస్థితులు, అంతర్గత కారణాలతో నిర్లిప్తంగా మారుతున్నా, ఆయా ప్రాంతీయ పార్టీల అగ్ర నాయకత్వానికి కాంగ్రెస్ అండగా నిలుస్తూ తనను తాను మలుచుకుంటున్న తీరు ఆకట్టుకుంటోందని అంటున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంలోనూ కాంగ్రెస్ దూకుడుగా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాని మోదీ ఇంటి ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఇందుకు తాజా ఉదాహరణగా చూపుతున్నారు. వారసత్వంగా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన రాహుల్.. ఆ పార్టీకి పునరుజ్జీవం తేవడానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు. అయితే వరుసగా మూడు ఎన్నికల్లో ఆయన వైఫల్యం చెందినా నాయకుడిగా ఇప్పుడిప్పుడు తనను తాను నిరూపించుకుంటున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా 2024 ఎన్నికల ముందు నుంచి రాహుల్ తీరులో మార్పు వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారత్ జోడో యాత్ర ద్వారా పాదయాత్ర చేసి ప్రజలకు దగ్గరయ్యేలా ప్రయత్నాలు చేసిన రాహుల్ ఇప్పుడు దేశం ఏం కోరుకుంటుందన్న విషయమై అవగాహన పెంచుకున్నారని అంటున్నారు. దీంతో సమయానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని చక్కదిద్దేలా చురుగ్గా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు ప్రస్తుతం నీట్ పేపర్ లీక్ వ్యవహారం జాతీయస్థాయిలో కుదిపేస్తుండగా, ఈ విషయంలో కాంగ్రెస్ ఎంటర్ అయిన తీరుతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయిందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ విషయమై సుదీర్ఘ పోరాటం జరుగుతుండగా, ఈ నెల 20న నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసిందని అంటున్నారు. ఆ రోజు కేంద్ర బలగాలు విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ రాహుల్ గాంధీ చేసిన మెరుపు ధర్నా దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. అంతేకాకుండా 21న రాహుల్ తోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు కూడా కేంద్రంపై ఒత్తిడి చేసేలా ఆందోళనలు చేయడం, ఈ విషయంలో బీజేపీ కూడా ఒక అడుగు వెనక్కి తగ్గినట్లు సంకేతాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా మారిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. మొత్తానికి తాజా పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి బూస్ట్ ఇచ్చినట్లుగా చెబుతున్నారు మరో వైపు ట్ ప్రశ్నాపత్రం లీక్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు కొనసాగిస్తున్న ఆందోళనలపై బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి స్పందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువత కొన్ని రోజులుగా ఢిల్లీ వీధుల్లో నిరసనలు కొనసాగించడం చాలా బాధకరమని ఆయన అన్నారు. పరీక్షలపై వారి ఆందోళనలు, సమస్యలు నిజమైనవని, సానుభూతితో పరిష్కరించాలని ఆయన సూచించారు. దీనిని బలప్రయోగం ద్వారా అణచివేసే శాంతిభద్రతల సమస్యగా చూడరని తాను ఆశిస్తున్నానని కేంద్ర ప్రభుత్వానికి చురకలంటించారు. ఇటువంటి చర్యలు వికసిత్ భారత్ లక్ష్యానికి అనేక వర్గాలను దూరం చేస్తుందని ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువ విద్యార్థులు కొన్ని రోజులుగా న్యూఢిల్లీ రోడ్లపై పడిగాపులు కాయడం తీవ్ర బాధాకరం... పరీక్షల వ్యవస్థలపై వారి ఆందోళనలు, భయాలు సమస్యలు నిజమైనవి... వాటికి సానుభూతితో, దీర్ఘకాలిక పరిష్కారాలతో బదులివ్వాలి... దీనిని కేవలం బలప్రయోగం ద్వారా అణచివేసే శాంతిభద్రతల సమస్యగా మాత్రమే చూడరని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.. నిరసనలు తెలుపుతున్న మహిళలు, యువతులపై క్రూరంగా వ్యవహరించడం నన్ను తీవ్రంగా కలచివేసింది... ఇలాంటి బలప్రయోగం దేశాన్ని 'వికసిత్ భారత్‌గా' తీర్చిదిద్దాలనే జాతీయ లక్ష్యం నుంచి అనేక వర్గాలను దూరం చేస్తుంది" అని మురళీ మనోహర్ జోషీ కేంద్రంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

# ఆధునిక సాంకేతికతతో దర్యాప్తు చేపట్టాలి

## ప్రజల ఫిర్యాదుల పరిష్కారమే పోలీసుల తొలి ప్రాధాన్యం : డీఐజీ ఆర్. భాస్కరన్






జగిత్యాల ప్రతినిధి జూలై 25 (ప్రజాకలం) ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా నమోదు చేసి, ఆలస్యం లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్ పోలీసు అధికారులకు సూచించారు. శనివారం జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఆయన జిల్లా పోలీసింగ్, శాంతిభద్రతలు, నేర నియంత్రణ, ప్రజా సేవల అమలు తీరుపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. జిల్లా పోలీసు అతిథి గృహానికి చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వాగతం పలికారు.అనంతరం గౌరవ వందనం స్వీకరించిన ఆయన జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఎఫ్ఐఆర్‌ల నమోదు, కేసుల దర్యాప్తు, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్ష పడేలా పటిష్ట ఆధారాలు సేకరించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశం ఇచ్చారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) విభాగాల పనితీరును సమీక్షించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఆధారాల విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజీల వినియోగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలని సూచించారు.

అలాగే పెండింగ్ కేసులు, వారెంట్లు, నేర గణాంకాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, క్రమశిక్షణ, ప్రజా సేవల అమలు సంతృప్తికరంగా ఉన్నాయని డీఐజీ ఆర్. భాస్కరన్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మానాలలో ఎల్‌నినో పై అవగాహన సదస్సు



రుద్రంగి, జూలై 25, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఓ (చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్) ఉ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, రుద్రంగి మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి కిరణ్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే పరిస్థితి కనిపించడం లేదని, మేఘాలు వచ్చినప్పటికీ తగినంత వర్షం కురవక భూగర్భ జలాలు తగ్గే అవకాశముందని వివరించారు. ఈ నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పేసర్లు, కందులు, మక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంటల మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని, మినుములు, శనగలు వంటి పప్పుధాన్యాల సాగు భూమి సారాన్ని పెంచుతుందని తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా బోరు ప్రాంతాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, రైతులు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్, ఖర్జూరం వంటి దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే పంటల సాగుపై ప్రభుత్వం సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నందున రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అవసరమైన రైతులకు కంది, పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి, నీటి వనరులను సంరక్షిస్తూ పంటల ఎంపిక చేసుకుంటే నష్టాలను గణనీయంగా తగ్గించుకో వచ్చని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జ్యోతి, సెక్రెటరీ అనిల్, గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్, సొసైటీ సీఈవో రాజారాం, జక్కు మోహన్, జక్కు లింగారెడ్డి, జక్కుల లక్ష్మీ నర్సయ్య, జక్కు వంశీ, కారోబర్ తిరుపతి గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు

## -పరీక్షా వ్యవస్థలో పారదర్శకత ఉండాలి ఏఐపీసీ

పెద్దపల్లి,జూలై 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పేపర్ లీక్‌లను పూర్తిగా అరికట్టాలని,పరీక్షా వ్యవస్థలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పక్షపాతాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏఐపీసీ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ నాయకత్వంలో నీట్ పేపర్ లీక్ ఘటనను తీవ్రంగా నిరసిస్తూ,రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐపీసీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు అండగా నిలుస్తున్న ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయకుండా, శాంతియుత నిరసన




తెలిపే హక్కును గౌరవించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని,వారికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా నాయకురాలు భారతి దేవి,గ్రామ అధ్యక్షుడు కీర్తి హరీష్,సిరిసిల్ల శంకర్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాల్వెన రవి,బొడ్డిపల్లి అశోక్, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నెరువట్ల రామస్వామి,గడ్డం సాయి,గుర్రాల రాజు,సదానందం,రాజు, పోగుల తిరుపతి తదితరులతో పాటు కాంగ్రెన్ పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు,తదితరులు పాల్గొని తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు.

# వెల్గటూర్ లో "కేజీవీల్స్" తో చెడిపోతున్న రహదారులు..

- ఇనుప చక్రాలు వెళ్లడంతో ముక్కలవుతున్న రోడ్లు
- గుంతలల్లో అదుపు తప్పి పడిపోతున్న వాహనదారులు
- పోలీసుల సూచనలు పాటించాలంటున్న బాటసారులు



వెల్గటూర్ జులై 25, ప్రజాకలం ప్రతినిధి :

జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలో కొందరు ట్రాక్టర్ యాజమనుల నిర్లక్ష్యం మూలంగా రహదారులన్ని చెడిపోతున్నాయి. ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న తారు రోడ్లు, గ్రామాలల్లో గల సీసీ రోడ్లు కేజీవీల్స్ ( ఇనుప చక్రాలు) వెళ్లడం మూలంగా గుంతలు పడి పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. ట్రాక్టర్లకు అమర్చిన ఇనుప చక్రాలు రహదారుల పై వెళ్లడం వలన ఇనుప పళ్ళు రోడ్ల పై ఒత్తిడి తెచ్చి తారును ముక్కలు చేస్తున్నాయి. ఆ రోడ్ల పై బలమైన గీతలు పడగా, వర్షపు నీరు చేరి పెద్ద, పెద్ద గుంతలుగా మారుతున్నాయి. కేజీవీల్స్ వెళ్లి పాడై పోతున్న రహదారుల పై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు.

చట్టపరమైన చర్యలు : రహదారులను పాడు చేసినందుకు మోటారు వాహనాల చట్టం ప్రకారం పోలీసులు, రవాణాశాఖ అధికారులు భారీగా ఫైన్ వేయవచ్చు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినందుకు వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ లేదా వాహనం యజమాని పై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసే అవకాశం ఉంది.

పోలీసులు ట్రాక్టర్ యాజమానులను పిలిచి కేజీవిల్స్ వేసుకొని రహదారుల పై వెళ్ళేటప్పుడు కొన్ని జాగ్రత్త లు పాటించాలని పేర్కొంటూ ఎన్నిసార్లు అవగాహనా కార్యమాలు నిర్వహించిన వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. ఇప్పటికైనా ట్రాక్టర్ యజమానులు, డైవర్లు స్పందించి పోలీసులు తెలిపిన సూచనలను పాటించి , రహదారులు చెడిపోకుండా చూడాలని మండల ప్రజ లు, బాటసారులు కోరుకుంటున్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

## : ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 25 (ప్రజాకలం) ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన కంటింజెన్సీ ప్లాన్‌లోని సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సూచించారు. వ్యవసాయ శాఖ విడుదల చేసిన అవగాహన వీడియోలో పేర్కొన్న సూచనలను రైతులు కచ్చితంగా అనుసరించాలని ఆయన కోరారు. వర్షపాతం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల నిర్వహణ చేపట్టడం ద్వారా దిగుబడుల నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ సాగు పనులు చేపట్టాలని, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి రైతు అప్రమత్తంగా ఉండాలని కూన గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.

# కూర్మ సంఘం ఆధ్వర్యంలో పస్కా బీరయ్యకు ప్రత్యేక బోనాలు



రుద్రంగి, జూలై 25,(ప్రజాకలం ప్రతినిధి)రుద్రంగి మండలం మానాల గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా కూర్మ సంఘం ఆధ్వర్యంలో పస్కా బీరయ్యకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు బోనాలు తీసుకువచ్చి మొక్కులు చెల్లించగా, సంఘ సభ్యులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ఆడి పంటలు పుష్కలంగా పండాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కూర్మ సంఘం సభ్యులు , మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా నిర్లక్ష్యం..ఒకే టైర్ తో రోడ్డెక్కిన ట్రాక్టర్.

మల్లాపూర్ జూలై 25 ( ప్రజా కలం ప్రతినిధి) మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఇప్పటికే అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, తాజాగా శనివారం పాత ధాం రాజ్‌పల్లి నుంచి మెట్‌పల్లి వైపు ఒకే టైర్‌తో ఇసుక లోడ్ తీసుకెళ్తున్న ట్రాక్టర్ రహదారిపై అతి వేగంగా ప్రయాణించడం స్థానికులను భయాందోళనకు గురిచేసింది.



ముందు భాగంలో ఒక టైర్ లేకుండానే భారీ ఇసుక లోడ్‌తో ట్రాక్టర్‌ను అతివేగంగా నడపడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వాహనం ఎప్పుడు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతుందోనన్న భయంతో రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులు, పాదచారులు తీవ్ర భయాందోళన కు గురయ్యారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలు నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి ప్రమాదకర వాహనాలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంతో పాటు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

## గడువులోగా 100 శాతం పూర్తి చేయాలి – జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 25 (ప్రజాకలం) ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయంలో మెట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి నమోదు శాతాన్ని మరింత పెంచాలని, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ నీత, సంబంధిత శాఖల అధికారులు, బీఎల్‌వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దర్గా తలనీలాల అవినీతిపై విచారణ ఏది..?

- అవకతవకలకు పాల్పడిన వారిని కాపాడింది ఎవరు..?
- కారకులపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడ్డది ఎవరు..
- తిరిగి విచారణ చేపట్టాలని స్వేరో లీడర్ గారె జయరాజ్ డిమాండ్



( వరంగల్/పర్వతగిరి) జూలై 25, ప్రజాకలం ప్రతినిధి. దర్గా అన్నారంలో జరిగిన తలనీలాల అవినీతి ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడానికి కారణం ఏమిటి అని స్వెరోస్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా గతం లో పత్రికల్లో వచ్చిన ఆరోపణలకు ఇన్ని రోజులు గడిచిన సరైన సమాధానం చెప్పకుండా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనక కారకులు ఎవరు అని ప్రశ్నించారు. వేలాది మంది ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించే తల నీలాల విషయం లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై ఎవరు నోరు మెదపకపోవడం విచారకరమని అన్నారు. విచారణ, చర్యలు ఏవీ లేనప్పుడు తల నీలాల అవకతవకల్లో పెద్ద తలకాయలు ఉన్నట్టు గా భావించాలా అని ఎద్దేవ చేశారు. లక్షల రూపాయల్లో అవకతవకలు జరిగినట్టు గతం లో పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి అని ఇప్పటికైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ డబ్బును రికవరి చేయాలని జయరాజ్ డిమాండ్ చేశారు.

# యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు



పెద్దపల్లి,జూలై 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు పడ్డాయి. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జండా చౌరస్తా నుంచి మజీద్ వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులు శనివారం యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యాయి.తొలుత రోడ్డును 66 అడుగుల వెడల్పుతో నిర్మించాలని భావించినప్పటికీ,వ్యాపారుల అభ్యంతరాలు మరియు వినతుల మేరకు సర్వత్రా చర్చలు జరిగాయి.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావు ప్రత్యేక చొరవ తీసుకుని మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు,వ్యాపారులతో చర్చలు జరిపారు.ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రహదారి వెడల్పును 55 అడుగులకు పరిమితం చేస్తూ విస్తరణ చేపట్టాలని ఖరారు చేశారు.రోడ్డు విస్తరణను వ్యతిరేకిస్తూ కొందరు వ్యాపారులు కోర్టును ఆశ్రయించడంతో పనులు నిలిచిపోతాయనే ప్రచారం జోరుగా సాగింది.అయితే వ్యాపారులు కోర్టును ఆశ్రయించినప్పటికీ,కోర్టు సూచనలు,ఆదేశాలు ఏ విధంగా ఉన్నాయో అదేవిధంగా చట్టబద్ధంగా ముందుకు వెళ్లేలా మున్సిపల్ శాఖ అధికారులు పావులు కదిపారు.రోడ్డు విస్తరణ పనులను ఎక్కడా నిలిపివేసే ప్రసక్తి లేదని,శనివారం నుంచి ప్రారంభమైన కూల్చివేతలు,విస్తరణ పనులు ఇకపై నిరంతరంగా కొనసాగుతాయని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ వెంకటేష్ స్పష్టం చేశారు.విస్తరణ పనుల్లో భాగంగా ముందస్తు చర్యగా పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ శాఖ అతిథి భవనాన్ని అధికారులు నేడు నేలమట్టం చేశారు.ఇప్పటికే మెయిన్ రోడ్డులోని పలు షాపులు,భవనాలకు మున్సిపల్ శాఖ అధికారులు స్పష్టమైన మార్కింగ్ ఇచ్చారు.వరుస సెలవులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని,ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక యంత్రాలు,సిబ్బందితో పనులను వేగవంతం చేసేందుకు అధికారులు పక్కా కార్యాచరణతో రంగంలోకి దిగారు.రోడ్డు విస్తరణ పనులు ఆచరణలోకి రావడంతో ప్రధాన రహదారిపై దుకాణాలు కలిగిన వ్యాపారులు,భవన యజమానుల్లో ఆందోళన ఛాయలు అలుముకున్నాయి.తమ ఉపాధి దెబ్బతింటుందని, దుకాణాలు కోల్పోవాల్సి వస్తుందనే ఆవేదన వ్యక్తం చేస్తున్న వారు.. నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మరోవైపు,ఈ ప్రధాన రహదారి విస్తరణ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయి, ప్రయాణం ఎంతో సులభతరం అవుతుందని వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ ప్రాజెక్టు పట్టణ సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అయ్యప్ప ధర్మ ప్రచారమే ధ్యేయం

## పెద్దపల్లి ఏబీపీపీ నూతన కమిటీ ఎన్నిక - అధ్యక్షుడిగా జక్కుల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



పెద్దపల్లి,జూలై 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అయ్యప్ప ధర్మ ప్రచారమే లక్ష్యంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ పెద్దపల్లి నూతన కమిటీ ఎన్నిక శనివారం స్థానిక శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో జరిగింది.జక్కుల శ్రీనివాస్ గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏబీపీపీ తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో శరణుఘోష పలికారు.అనంతరం సర్వసభ్యుల సమక్షంలో ఏబీపీపీ పెద్దపల్లి నూతన బ్రాంచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా భూతగడ్డ అజయ్ కుమార్,కార్యదర్శిగా నక్క సతీష్,సంయుక్త కార్యదర్శిగా భూతగడ్డ సంపత్,కోశాధికారిగా చుంచు యాదగిరి, వాలంటీర్ కెప్టెన్ గా వేలుపుల గట్టయ్య, సెంట్రల్ ఎలక్టోరల్ సభ్యులుగా ముత్యాల భీమరాజు,కార్యవర్గ సభ్యులుగా కొక్కుల కుమార్,వేల్పుల శ్రావణ్, ముత్యాల వెంకటేష్,నక్క రాజమొగిలి,కెక్కర్ల లింగయ్య,ముత్యాల సతీష్,ముత్యాల పృథ్వి,మౌటం నర్సింగ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో జనగామ తిరుపతి అయ్యప్ప స్వామి సాక్షిగా ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరూ నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అయ్యప్ప ధర్మ ప్రచారంతో పాటు,సామాజిక సేవా కార్యక్రమాలు,పడి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని,ఏబీపీపీని జిల్లాలో మరింత బలపరచడానికి కమిటీ సభ్యులందరి సహకారంతో విశేషంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.రాబోయే మండల- మకరవిలక్కు సీజన్ కార్యాచరణపై సమావేశంలో చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు.పెద్దపల్లి ప్రాంతంలో అయ్యప్ప దీక్షా నియమాలు,ధర్మ ప్రచారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,పేద అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేయడం,అలాగే మండల పూజలు,పడిపూజలు,శబరిమల యాత్రకు వెళ్లే భక్తులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఏబీపీపీ ప్రతినిధులు వీరప్పన్ గురుస్వామితో పాటు పలువురు స్థానిక స్వాములు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైల్వే భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,జూలై 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో చేపడుతున్న రైల్వే లైన్ల విస్తరణ,ఆధునీకరణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీరాములుతో కలిసి దక్షిణ మధ్య రైల్వే,రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఓదెల,పెద్దపల్లి,రామగుండం,అంతర్గాం మండలాల్లో ప్రతిపాదిత రోడ్డు ఓవర్ బ్రిడ్జ్‌ల,రోడ్డు అండర్ బ్రిడ్జ్‌లు,ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ పురోగతిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షించారు.రైల్వే లెవల్ క్రాసింగ్‌ల ప్రస్తుత పరిస్థితి,భూసేకరణలో ఎదురవుతున్న అంశాలు,నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను రైల్వే, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైల్వే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ నేపథ్యంలో నిర్మాణ పనులు ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణను రెవెన్యూ అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు కనీస ఇబ్బందులు కలగకుండా రైల్వే అధికారులు అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి,సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.భూసేకరణ ప్రక్రియలో తలెత్తే సమస్యలను పరస్పర సహకారంతో వెంటనే పరిష్కరించి ప్రాజెక్టుల అమలుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలోని ఓదెల,పెద్దపల్లి,రామగుండం, అంతర్గాం మండలాల్లో ప్రతిపాదిత రైల్వే వంతెనలు,అండర్ బ్రిడ్జ్‌లు,ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు కూడా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,తహసీల్దార్‌లు ఓదెల వనజ ,పెద్దపల్లి రాజయ్య,అంతర్గాం,రామగుండం తహసీల్దార్లు,ఏడీ సర్వేయర్,సంబంధిత రెవెన్యూ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ భూసేకరణ నిపుణులు పి.దేవరాజు,కాజీపేట,రామగుండం సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు హరిహరాచారి,ఓం ప్రకాష్,రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల చిరకాల స్వప్నం సాకారం

## - ఆగస్టు 1న నూతన కోర్టు భవన శంకుస్థాపన మహోత్సవం

## - స్థల పరిశీలన చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



పెద్దపల్లి,జూలై 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ శివారులో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన నూతన జిల్లా న్యాయస్థాన భవన సముదాయ శంకుస్థాపన కార్యక్రమానికి సర్వం సిద్ధం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అధికారులను ఆదేశించారు.ఆగస్టు 1న నిర్వహించనున్న శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు.శుక్రవారం రాఘవపూర్ శివారులో ప్రభుత్వం నూతన కోర్టు భవన నిర్మాణం కోసం కేటాయించిన భూమిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్వయంగా సందర్శించారు.స్థల పరిశీలన అనంతరం శంకుస్థాపన వేడుకకు అవసరమయ్యే ప్రాంగణ ఏర్పాట్లు,వేదిక నిర్మాణం,అతిథుల ఆహ్వానం,భద్రత,ఇతర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.కార్యక్రమం ఎలాంటి లోపాలకు తావులేకుండా అత్యంత వైభవంగా జరిగేలా చూడాలని ఆమె అధికారులను ఆజ్ఞాపించారు.చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నూతన జిల్లా కోర్టు భవన సముదాయ నిర్మాణం సాకారమవుతుండటం పట్ల న్యాయవాద వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ఏవో రాజ్ కుమార్,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచూరి శ్రీకాంత్,ట్రెజరర్ బొంకూర్ సంతోష్,లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుంభం సంతోష్‌తో పాటు పలువురు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి – టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్



పెద్దపల్లి,జులై25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఉద్యోగుల పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ నాన్–గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమీపంలో గల ఐఎంఏ హాల్‌లో శనివారం టీఎన్‌జీఓల పెద్దపల్లి జిల్లా 2026–29 తొలి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీ బొంకూరి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు అన్ని యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి చెల్లింపులు లేకుండా కోటి రూపాయల ఆ పైబడి ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు,ఈహెచ్‌ఎస్ స్కీమ్‌ను ప్రవేశపెట్టి ఎన్నో ఉద్యోగ కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా,మానసికంగా,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సీపీఎస్ ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు.ఎలాంటి ఆంక్షలు లేని ఈహెచ్‌ఎస్ విధానాన్ని రూపొందించి ఉద్యోగులకు సులువైన వైద్య సేవలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ,డీఏలు,పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు మిగతా ఉద్యోగ సమస్యలను పరిష్కరించి,ఉద్యోగ సంఘాల పక్షాన నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ సంఘాన్ని మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దుతూ ప్రతి ఉద్యోగి సమస్య పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తామని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సభ్యత్వ నమోదు చేపట్టాలని,ఉద్యోగుల హక్కుల పరిరక్షణ,సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి,కోశాధికారి కొమురయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి,శ్రీనివాస్,స్వప్న కుమారి,సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్,శ్రీధర్, రమేష్,సౌమ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి,పబ్లిసిటీ సెక్రటరీ నిశాంత్ రావు,కార్యవర్గ సభ్యులు శిల్పా రెడ్డి,స్వప్న,శివధర్మతేజ,ముస్తఫా,నామినేటెడ్ సభ్యులు రాజారత్నం, సంపత్,శ్రీనివాసంతో పాటు పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,రూరల్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు అమరేందర్ రెడ్డి,ప్రేమ్ సాగర్,రామగుండం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్,సరిత,సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు భాగ్యమ్మ,రాజిరెడ్డి,మంథని యూనిట్ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, రోహిత్ వేముల బిల్లు పై గల కమిటీల్లో మంత్రి అడ్లూరికి స్థానం

వెల్గటూర్, జులై 25, ప్రజాకలం ప్రతినిధి తెలంగాణలో సామాజిక న్యాయాన్ని మరింత బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రెండు అత్యంత కీలక కమిటీలలో సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.1077ను ప్రభుత్వం జారీ చేసింది. సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలో



చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న ఉన్నతస్థాయి కమిటీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సభ్యునిగా చేర్చారు. అదేవిధంగా ఉన్నత విద్యా సంస్థల్లో కుల, సామాజిక గుర్తింపు ఆధారంగా వివక్షను నిరోధించే లక్ష్యంతో రూపొందిస్తున్న రోహిత్ వేముల తెలంగాణ (ఉన్నత విద్యలో గుర్తింపు ఆధారిత వివక్ష నిరోధక) బిల్లు–2026” కు సంబంధించిన శాసన రూపకల్పన పై అధ్యయనం చేసి సూచనలు చేయనున్న కేబినెట్ సబ్ కమిటీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సభ్యత్వం కల్పించింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పరిపాలనకు కేంద్రబిందువుగా నిలిపిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాల కల్పన, రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, రాజ్యాంగబద్ధమైన, న్యాయసమ్మతమైన సిఫారసులు అందించేందుకు కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అలాగే, ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థులు ఎలాంటి వివక్షకు గురికాకుండా చట్టపరమైన రక్షణ కల్పించే విధంగా రోహిత్ వేముల బిల్లును ఆదర్శవంతమైన శాసనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల అమలుకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆ దిశలో తీసుకుంటున్న ప్రతి నిర్ణయం తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతుందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఈ రెండు కీలక కమిటీలలో సభ్యత్వం కల్పించడం ద్వారా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌ల సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఆయన పాత్ర మరింత బలోపేతం కానుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయం సాధనలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన

# ఫెర్టీ9 వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్

హనుమకొండ జులై 25 ప్రజా కలం ప్రతినిధి

ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణలో ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ నెట్‌వర్క్‌గా పేరుగాంచిన ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది.ఇందులో భాగంగా ఫెర్టీ9 క్లినికల్ బృందం ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో తమ పరిశోధనా పత్రాలను సమర్పించి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచింది. శనివారం హనుమకొండలోని ఫెర్టీ9 ఐ వీ ఆఫ్ సెంటర్లో మీడియా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ... ఈ ఏడాది ఈ శ్రీ 2026లో 4 పరిశోధనా పత్రాలు,ఒక ఓరల్ ప్రజెంటేషన్, జపాన్‌లోని టోక్యోలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో 4 పరిశోధనా పత్రాలు, అలాగే ఆస్పిరైస్ కాన్ఫరెన్స్లో 11 పరిశోధనా పత్రాలను ఫెర్టీ9 వైద్య నిపుణులు సమర్పించారు.గత ఐదేళ్లుగా నిర్వహించిన ఐ యూఐ చికిత్సల ఫలితాలపై ఆధారపడి చేసిన ఈ పరిశోధనలో మహిళల పెరుగుతున్న వివాహ వయస్సు, ఉద్యోగ జీవనశైలి,నైట్ షిఫ్ట్‌ల ప్రభావం, అలాగే పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం,డిఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ పెరగడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించారు. భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో తెలంగాణలో ఇది 1.8, ఆంధ్రప్రదేశ్‌లో 1.7కు చేరిందని ఫెర్టీ9 పేర్కొంది. డా. అనూష కూషణపల్లి, డిప్యూటీ మెడికల్ డైరెక్టర్, ఫెర్టీ9 వరంగల్ మాట్లాడుతూ, “మారుతున్న జీవనశైలి,ఆలస్య వివాహాలు, ఉద్యోగ ఒత్తిడి,పీసీ ఓ ఎస్, పురుషుల్లో వీర్య నాణ్యతలో మార్పులు వంటి కారణాల వల్ల సంతాన సమస్యలు పెరుగుతున్నాయనీ,సరైన సమయంలో నిపుణులను సంప్రదించి అవసరమైన పరీక్షలు, ఆధునిక ఫెర్టిలిటీ చికిత్సలు ప్రారంభిస్తే విజయావకాశాలు మరింత మెరుగుపడతాయనీ సూచించారు. ఫెర్టీ9 వరంగల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక సాంకేతికత, వ్యక్తిగత వైద్య సంరక్షణతో ప్రతి దంపతికి ఉత్తమ ఫెర్టిలిటీ సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 తన అన్ని 11 కేంద్రాల్లో నీడిల్–ఫ్రీ ఐవీఆఫ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే నొప్పి, ఆందోళనను తగ్గించవచ్చని సంస్థ



తెలిపింది.అదనంగా,కృత్రిమ మేధస్సు, ఆధారిత ప్రజనన ఆరోగ్య పరిశోధనలపై కూడా ఫెర్టీ9 పని చేస్తోంది. దీని ద్వారా ఐవీఆఫ్ విజయశాతాన్ని పెంచడం, ఇంప్లాంటేషన్ వైఫల్యాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

భవిష్యత్తులో ఇంప్లాంటేషన్ వైఫల్యాలు,గర్భస్రావాల నివారణకు ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని దంపతులకు మరింత ఆధునిక ఫెర్టిలిటీ సేవలను అందించేందుకు ఫెర్టీ9 కృషి చేయనుంది. ఫెర్టీ9 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 11 ఫెర్టిలిటీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోంది. వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక వైద్య సాంకేతికత,అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ప్రపంచ స్థాయి ఫెర్టిలిటీ చికిత్సలతో వేలాది మంది దంపతులకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందిస్తోంది. పరిశోధన, నాణ్యమైన వైద్య సేవలు, రోగి–కేంద్రిత సంరక్షణతో ఫెర్టిలిటీ రంగంలో విశ్వసనీయ సంస్థగా ఫెర్టీ9 కొనసాగుతోంది.

# దోనగుట్టలో అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి

## నరసింహ స్వామి గిరిప్రదక్షిణ మహోత్సవం - సిద్ధ జలధార “దోనె” జల ప్రోక్షణతో పావనమైన భక్తులు

హనుమకొండ జులై 25 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ న్యూ శాయంపేట లోని దోనగుట్ట శ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీనరసింహస్వామి స్వయంభూ దేవాలయశీలో శనివారం అత్యంత పవిత్రమైన తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నరసింహ స్వామి గిరిప్రదక్షిణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం నుండి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రీమన్నారాయణ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన ఆకర్షణ అయిన సిద్ధ జలధార “దోనె” జల ప్రోక్షణ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించారు.వేలాది మంది భక్తులు పవిత్ర జలాన్ని శిరస్సున చల్లుకుని తీర్థంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గ్రంధి సూర్యనారాయణ సత్యవతి మాట్లాడుతూ,ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి ముక్కోటి ఏకాదశితో సమానమైన పుణ్యకాలం.మన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధి చెంత,పెద్ద దివ్వె ఆకారంలో నిరంతరం జీవజలంతో వెలిగే దివ్య జలధారయే మన దోనె అని తెలిపారు.

**పురాణ గాథ,దివ్య ప్రాశస్త్యం:**
పూర్వం హిమాలయాల నుండి వచ్చిన రుషులు,సిద్ధ పురుషులు ఈ దోనె వద్దనే సంధ్యావందనం చేసేవారని చరిత్ర చెబుతోందని పేర్కొన్నారు.నేటికీ ప్రతి ముఖ్య ఏకాదశి నాడు వామన రూప రుషులు సూక్ష్మంగా వచ్చి ఈ పవిత్ర దోనె వద్ద జల ప్రోక్షణ పొందుతారని భక్తుల విశ్వాసం అని చెప్పారు.

**సిద్ధ జల ప్రోక్షణ మహత్త్వం:** ఈ పవిత్ర జలాన్ని తలపై ప్రోక్షించుకుని,ప్రసాదంగా స్వీకరించడం వల్ల ఎందరో భక్తుల దీర్ఘకాలిక రుగ్మతలు తొలగిపోతాయని,మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకటరమణాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్ రావు, మామిండ్ల రాజు,డిసిసి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని,గిరిప్రదక్షిణ చేసి పునీతులయ్యారు.





## మినీ మొబైల్ షాప్ ను ప్రారంభించిన బాసు శ్యామల హనుమంతు నాయుడు



ప్రజా కలం జులై 25 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సుంకులమ్మ మెట్టు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినీ మొబైల్ షాపును బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానికంగా ఇలాంటి ఆధునిక మొబైల్ దుకాణాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. వినియోగదారులకు నాణ్యమైన మొబైల్ ఫోన్లు, యాక్సెసరీస్ మరియు అత్యుత్తమ సేవలను అందుబాటు ధరలో అందించాలని షాపు యజమాని దినకర్ చందు కు తెలిపారు. యువత ఇటువంటి వ్యాపార రంగాల్లో రాణించి, ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షిస్తూ, నిర్వాహకులకు వ్యాపార శ్రేయస్సు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్గేర్ ఉపసర్పంచ్ గోపాల్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి. శేఖర్ నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా అల్లాడి పాల్ రాజ్

### జాతీయ అధ్యక్షులు ఎర్రమల రాములు నియామకం



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జులై 25 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న మాలలను ఐక్యం చేస్తూ, మాలలకు రాజ్యాంగబద్ధంగా రావలసిన న్యాయపరమైన హక్కుల కోసం కృషి చేస్తున్న భద్రాచలం ప్రాంతానికి చెందిన అల్లాడి పౌల్ రాజ్ ను మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తున్నానని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఎర్రమల రాములు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి గ్రామంలో మాల మహానాడు గ్రామ కమిటీని ఏర్పాటు చేస్తూ, మండల నియోజకవర్గ కమిటీలను పూర్తి చేసేందుకు మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా అల్లాడి పౌల్ రాజ్ నియమిస్తున్నానని జాతీయ అధ్యక్షులు ఎర్రమల రాములు తెలిపారు. అల్లాడి పౌల్ రాజ్ గతంలో జిల్లా అధ్యక్షులుగా ఉన్న సమయంలో జిల్లాలో నిర్మాణం చేపట్టడం జరిగిందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని మరోసారి జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తనకు మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన జాతి అధ్యక్షులు ఎర్రమల రాములుకి, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాల మహానాడు నిర్మాణాన్ని గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు పూర్తి కమిటీలను ఏర్పాటు మాలల ఆత్మగౌరవని నిలబెడతానని తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం కానివ్వనని తెలియజేశారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



ప్రజా కలం న్యూస్ 25 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలోని గద్వాల తిరుపతి శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు తొలి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొన్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం ఆలయ చైర్మన్ మరిడి శ్రీకాంత్ దంపతులు ఎమ్మెల్యే సతీమణి తులసి మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్లు రాధామ్మ రెడ్డి, మధుమతి, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులకు పూల మొక్కలు అందించి, కలెక్టరేట్ కు ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

ఖమ్మం, జులై 25(ప్రజా కలం న్యూస్ ) రైతు డిస్కం, రెడ్ కో వైస్ చైర్మన్ అండ్ ఎండి ముషారఫ్ ఫారూఖీ, టిజి ఎన్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారికి ఘన స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిబింబించేలా పూల మొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థ, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చేపడుతున్న చర్యలు, విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయం పై సంక్షిప్తంగా వివరించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు టీజీఎన్‌పీడీసీఎల్ అందిస్తున్న సహకారాన్ని ఆయన అభినందించారు.

ముషారఫ్ ఫారూఖీ, కర్నాటి వరుణ్ రెడ్డి లు జిల్లా యంత్రాంగం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు సంస్థ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



## అధికారులు పట్టించుకోకపోతే... తానే రంగంలోకి!

### స్వంత ఖర్చుతో మెటీరియల్ సమకూర్చి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం – వాహనదారుల ప్రశంసలు

(వరంగల్/వర్ధన్నపేట): జులై 25, ప్రజాకలం ప్రతినిధి: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామం మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారాయి. గత కొన్ని రోజులుగా ఈ గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఇతర వాహనాలు ప్రమాదాలకు గురవుతుండగా, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో సమస్య అలాగే కొనసాగింది. ఈ పరిస్థితిని చూసిన గ్రామ సర్పంచ్ భర్త, సామాజిక బాధ్యతతో స్పందించారు. ముందుగా రోడ్డు గుంతల విషయాన్ని ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అది తమ పరిధిలో కాదని, జాతీయ రహదారి అధికారుల పరిధిలోకి వస్తుందని వారు చేతులెత్తేశారు. దీంతో అధికారుల స్పందన కోసం ఎదురుచూడకుండా, ప్రయాణికుల భద్రతే ముఖ్యమని భావనతో స్వయంగా ముందుకొచ్చారు. గ్రామ



సిబ్బంది సహకారంతో గుంతలు పూడ్చేందుకు అవసరమైన మెటీరియల్‌ను స్వంతంగా సమకూర్చి, దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తూ రహదారిని మరమ్మతు చేయించారు. దీంతో ప్రమాదకరంగా మారిన రహదారి కొంతవరకు సురక్షితంగా మారింది. ఈ చర్యతో నిత్యం ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, గ్రామస్తులు ఆయన సేవాభావాన్ని అభినందించారు. "అధికారులు స్పందించని సమయంలో ప్రజల కోసం ముందుకొచ్చి పని చేయడం నిజమైన సామాజిక సేవ" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ, జాతీయ రహదారిపై శాశ్వత మరమ్మతులు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత హైవే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఒక వ్యక్తి చూపిన చొరవ అధికార యంత్రాంగానికే ఆదర్శంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

## క్యాన్సర్ చికిత్సకు మెరుగైన సౌకర్యాలు

### ఆంకాలజిస్ట్,హెమటాలజిస్ట్ డాక్టర్ భారత్

హనుమకొండ జులై 25 ప్రజా కలం ప్రతినిధి : యశోద హాస్పిటల్స్‌లోని ఆంకాలజీ విభాగం సమగ్ర,రోగి-కేంద్రిత వ్యక్తిగతీకరించిన క్యాన్సర్ చికిత్సను అందించడానికి కట్టుబడి ఉంది. సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ హెమటాలజిస్ట్ డాక్టర్ వాస్పాని భారత్ అన్నారు. శనివారం హనుమకొండ నగరంలోని యశోద క్లినిక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వాస్పాని భారత్ మాట్లాడుతూ.. ప్రతి రోగికినెక్స్ట్-జనరేషన్ సీక్వెన్సింగ్ పరీక్షలు,ఫ్లో సైటోమెట్రీ ఇతర ప్రత్యేకమాలిక్యులర్ పరీక్షల ఫలితాల ఆధారంగా వ్యక్తిగతచికిత్స ప్రణాళిక రూపొందించబడుతుంది. ఈ పరీక్షలు రోగికి అత్యంత ప్రభావవంతమైన చికిత్సను ఎంపికచేయడంలో సహాయపడతా యి. క్లిష్టమైన కేసులను క్రమం తప్పకుండా నిర్వహించే మల్టీడిసిప్లినరీ ట్యూమర్ బోర్డ్ సమావేశాల్లో మెడికల్ ఆంకాలజి స్టులు,సర్జికల్ ఆంకాలజిస్టులు,రేడియేషన్ ఆంకాలజిస్టులు,పాథాల జిస్టులు,రేడియాలజిస్టులు ఇతర నిపుణులు కలిసికట్టుగా,ఉత్తమ చికిత్సా విధానాన్ని నిర్ణయిస్తారు. ఆసుపత్రిలో కీమోథెరపీ,టార్గెటెడ్ థెరపీ,ఇమ్యునోథెరపీతో పాటు, అవసరమైన రోగులకు సెల్



థెరపీ వంటి ఆధునిక సెల్యులర్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వివిధ రకాల క్యాన్సర్ సమస్యలతో బాధపడుతున్నారా ఇప్పుడు హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ వరంగల్ లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు రాజ్ కుమార్,నరేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జులై 25 భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి జి ప్లస్ టు నివాస అనుమతులు తీసుకొని అనుమతులు పూర్తిగా ఉల్లంఘించి జి ప్లస్ ఫైవ్ వ్యాపార సముదాయాన్ని నిర్మించారని, ఆ భవనంలో చట్ట విరుద్ధంగా "జీవి మాల్ "అనే వాణిజ్య సంస్థను ప్రారంభించాలని ప్రయత్నిస్తున్నారని ఈ చట్టవ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకోవాలని శనివారం నాడు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ఆధ్వర్యంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి హెచ్ డేవిడ్ రాజుకి, భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భద్రాచలం పట్టణంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు రోడ్డులో గ్రామపంచాయతీ నుండి తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి నిర్మించబడిన భవన నిర్మాణంలో తీవ్ర నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ఆరోపించారు. మొదట G+2 నివాస భవనానికి అనుమతి తీసుకొని, అనంతరం G+5 అంతస్తుల భారీ వాణిజ్య భవనం నిర్మించినట్లు ఆరోపించారు. అంతేకాకుండా నివాస భవన అనుమతిని ఇరువురు వ్యక్తులు విడివిడిగా అనుమతులు తీసుకొని



ఒకే భవనం కింద నిర్మించి తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి,ప్రస్తుతం కమర్షియల్ మాల్‌గా మార్చటానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఇది తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018, సెక్షన్-114, నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే అక్రమ నిర్మాణాలు ఉపేక్షించరాదని, గతంలో భద్రాచలంలో అక్రమ నిర్మాణం కూలి కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలో తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించిన వారిపై స్వతంత్ర సాంకేతిక కమిటీతో విచారణ నిర్వహించి, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి, అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాలను వాణిజ్య వ్యాపారాలను నిర్వహించాలనుకునే వారికి గ్రామపంచాయతీ ట్రేడ్ లైసెన్స్, కంప్లీషన్ సర్టిఫికెట్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వరాదని కోరారు. భద్రాచలంలో అక్రమ భవనాలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉన్నత న్యాయస్థానాన్ని, పంచాయతీరాజ్ కమిషనర్ కి, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కి, మానవ హక్కుల సంఘానికి, లోక్ యుక్త లో ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

## మన ఖమ్మం మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఆషాఢ శుభ లాభ్ ఆఫర్లు

పాలేరు జులై 25(ప్రజా కలం న్యూస్ ) బాధ్యతాయుతమైన జ్యువెలర్గా పేరుగాంచిన ప్రపంచంలోని అతిపెద్ద ఆభరణాల రిటైల్ సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో తన అన్ని షోరూమ్లలో 'ఆషాఢ శుభ లాభ్' ఆఫర్లను ప్రకటించింది. ఈ శుభమైన ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని, వినియోగదారులకు విస్తృత శ్రేణి ఆభరణాలపై ఆకర్షణీయమైన ఆదా అవకాశాలను అందిస్తోంది. ఈ పరిమిత కాల ప్రచారంలో భాగంగా, వినియోగదారులు బంగారం, అన్కట్ మరియు రత్నాల ఆభరణాల తరుగు ఛార్జీలపై గరిష్ఠంగా 30% వరకు తగ్గింపు, అలాగే డైమండ్ విలువపై గరిష్ఠంగా 30% వరకు తగ్గింపు పొందవచ్చు. అదనంగా పాత బంగారం మార్పిడిపై 0% తగ్గింపు (జీరో డిడక్షన్) సదుపాయం కూడా అందుబాటులో ఉంది. దీంతో ఇప్పటికే ఉన్న ఆభరణాలను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి లేదా కొత్త డిజైన్లలో పెట్టుబడి పెట్టడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. ఈ ప్రత్యేక ఆఫర్లు 2026 జులై 15 నుంచి ఆగస్టు 12 వరకు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలోని అన్ని మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్‌లలో, వర్తించే నిబంధనలు మరియు షరతులకు లోబడి అందుబాటులో ఉంటాయి. ఈ ప్రచారంపై మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం. పి. అహ్మద్ మాట్లాడుతూ శుభ సందర్భాలు భారతీయుల ఆభరణాల కొనుగోలు సంప్రదాయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఆశ్రేయస్సు, కొత్త ప్రారంభాలు మరియు కుటుంబ సభ్యులతో పంచుకునే అమూల్యమైన క్షణాలకు ప్రతీకలు. మా 'ఆషాఢ శుభలాభ్' ప్రచారం ద్వారా వినియోగదారులకు అత్యుత్తమ విలువను అందించడంతో పాటు నాణ్యత, పారదర్శకత మరియు విశ్వాసం పట్ల మా నిబద్ధతను మరోసారి చాటుతున్నాము. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లోని వినియోగదారులందరూ ఈ శుభ సందర్భాన్ని మా విస్తృత ఆభరణాల కలెక్షన్లో జరుపుకుంటూ అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని పొందాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం అన్నారు. వినియోగదారులు బంగారం, డైమండ్, ప్లాటినం, అన్కట్, రత్నాలు మరియు వెండి ఆభరణాల విస్తృత శ్రేణిని, అలాగే మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రత్యేక సిగ్నేచర్ కలెక్షన్లను అన్వేషించవచ్చు. వివాహాలు, బహుమతులు, ఆధునిక ఫ్యాషన్ మరియు రోజువారీ వినియోగం వంటి వివిధ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కలెక్షన్లు, సాంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక డిజైన్లతో సమన్వయం చేస్తూ ప్రతి వినియోగదారుడి అభిరుచికి అనుగుణంగా ఉంటాయి. వినియోగదారులు మలబార్ గోల్డ్ & డైమండ్స్ అందించే విశ్వసనీయ కస్టమర్ అష్యూరెన్స్ ప్రయోజనాలను కూడా పొందుతారు. వాటిలో వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్, పారదర్శక ధరలు, హాయిడ్ ప్రమాణాలకు అనుగుణమైన బంగారు ఆభరణాలు, ఐ జి ఐ / జి ఐ ఏ సర్టిఫైడ్ డైమండ్స్, జీవితకాల నిర్వహణ సేవలు, బైబ్యాక్ హామీ, అలాగే ఉత్పత్తికి సంబంధించిన పూర్తి వివరాల వెల్లడి వంటి సదుపాయాలు ఉన్నాయి. ఇవన్నీ ప్రతి కొనుగోలులో వినియోగదారులకు పూర్తి విశ్వాసం మరియు పారదర్శకతను అందిస్తాయి. బాధ్యతాయుతమైన జ్యువెలర్, మలబార్ గోల్డ్ & డైమండ్స్ తన విస్తరిస్తున్న రిటైల్ నెట్వర్క్ అంతటా అత్యుత్తమ విలువ, ప్రపంచ స్థాయి నైపుణ్యం మరియు బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల అచంచలమైన నిబద్ధతను అందిస్తూ కస్టమర్ ఫస్ట్ విధానాన్ని మరింత బలోపేతం చేస్తోంది.




## ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

### – కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు



పాలేరు జులై 25(ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండలంలోనిపరిధిలోని శనివారం జక్కేపల్లి గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్, పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో 57% లోటు వర్షపాతం ఏర్పడిందని ,ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు,వర్షాల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ కాలవ్యవధిలో పండే తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన పెసర, కంది , జొన్న, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు నిర్మించుకోవడం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. భూగర్భ జలాల పెరుగుదలకు, నీటి సంరక్షణకు, పంటల స్థిర దిగుబడులకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి , ఉపసర్పంచ్ , జక్కేపల్లి సొసైటీ చైర్మన్ దారా జయ శ్రీ, సొసైటీ ఉప అధ్యక్షులు,మండల వ్యవసాయ అధికారి వాణి, ఇరిగేషన్ ఏఈ నవీన్,పశు వైద్య అధికారి, విద్యుత్ శాఖ లైన్ మెన్, పంచాయతీ కార్యదర్శి ,వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మెడలు వంచిన రాహుల్ గాంధీ

### – ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే

### – టీపీసీసీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



జులై 25 వరంగల్ :– (ప్రజా కలం ప్రతినిధి) నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి విద్యార్థుల అభీష్టానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పేర్కొన్నారు. ఈ విజయానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నిరంతర పోరాటమే కారణమని ఆమె అన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, నీట్ వ్యవహారంపై 28 రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించడంతో కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి వైదొలగడం విద్యార్థుల ఉద్యమానికి లభించిన విజయంగా అభివర్ణించిన ఆమె, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వం కూడా ప్రజల మద్దతు పొందలేదని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. నీట్ నిరసనల సందర్భంగా మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎల్వి పాఠశాలలో గోరింటాకు సంబరాలు..



తానూర్, జులై 25(ప్రజా కలం) తానూర్ మండలంలోని ఎల్వి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం గోరింటాకు సంబరాలు ఘనంగా జరిగాయి. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు గోరింటాకు డిజైన్లతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమంత్ శంకర్, భూమన్ యాదవ్, మాధవరావు, సుదర్శన్, రజనీకాంత్, శిరీష్ కుమార్, సుజాత దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ 'ఆశ' స్కాలర్షిప్-2026 దరఖాస్తులు ప్రారంభం

### - విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు.



పాలేరు జులై 25(ప్రజా కలం న్యూస్ ) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) ఫౌండేషన్ జూబ్లీ 'ఆశ'స్కాలర్షిప్-20265 అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ స్కాలర్షిప్ ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ. 15,000, డిగ్రీ విద్యార్థులకు రూ. 75,000, పీజీ విద్యార్థులకు రూ. 1,50,000, ఐఐటీ విద్యార్థులకు రూ. 2,00,000, ఐఐఎం విద్యార్థులకు రూ. 5,00,000, వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు రూ. 2,00,000, అలాగే విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఏడాదికి రూ. 15 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 75 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించి, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల లోపు ఉన్న విద్యార్థులు భారతీయ ఈ స్కాలర్షిప్‌కు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ మార్కుల మెమో, ఆధార్ కార్డు, ఫీజు చెల్లించిన రసీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్బుక్ ప్రతితో కలిసి సెప్టెంబర్ 4లోపు www.sbifasha scholarship.org వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అన్ని వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యాకూబ్ పాషా కోరారు. మరిన్ని వివరాల కోసం 85208 60785 ను సంప్రదించవచ్చని లేదా పై వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

# గిరిజన నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ

**సీడీసీ, కింగ్ టు ద కింగ్డమ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చేయూత..**




తల్లాడ జులై 25 ప్రజా కలం న్యూస్ : గిరిజన, కోయ నిరుపేద కుటుంబాలకు సిడిసి (కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్), కింగ్ ఆఫ్ ద కింగ్డమ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వీటిని తల్లాడ టిసిసి అధ్యక్షులు ఖమ్మంపాటి ఇశ్రాయేలు చేతుల మీదుగా కొత్తమేడేపల్లిలోనీ గిరిజన చిన్నారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్య మంత్రిత్వ శాఖ మినిస్ట్రీస్ అధ్యక్షులు వంగల రత్న ప్రసాద్ ఆర్థిక సహాయ సహకారాలతో ఈ కుటుంబాలకు చేయూత అందించినట్లు తెలిపారు. సమాజంలో పేద కుటుంబాలను ఆదుకునే ఉద్దేశంతో ఈ సంస్థ స్థాపించడం జరిగిందని వారి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు గొల్లమందల దేవా సహాయం, గుంటి బాబురావు, రావూరి కృష్ణయ్య, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కాంగ్రెస్ పార్టీ విజయమే

**కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకట్ రెడ్డి**



పాలేరు జులై 25(ప్రజా కలం న్యూస్ ) గత వారం రోజులు గా నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారం పై అటు విద్యార్థులు,ఇటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం ఫలితంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారన్నారు. కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఢీల్లీలో మొదలైన ఉద్యమం దేశ వ్యాప్తంగా నిరసనలకు కారణం అయిందని ఆయన చెప్పారు.నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఢీల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ తీరుపై ధర్నా చేపడితే వారిని అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.దీనిపై దేశ వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు వెల్లువెత్తాయని ఆయన అన్నారు.దీంతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున చేపట్టిన ఆందోళనల కారణం గా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం జరిగిందని ఇది కాంగ్రెస్ పార్టీ విజయమే అని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి తెలిపినారు.

# గోదావరి పుష్కరాలు-2027 భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

**వాచ్ టవర్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, సీసీటీవీలతో పకడ్బందీ భద్రతకు ఆదేశాలు**




నిర్మల్ జూలై 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) గోదావరి పుష్కరాలు-2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ రాష్ట్రంలోని పుష్కర జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా పుష్కర ఘాట్ల వద్ద వాచ్ టవర్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సీసీటీవీ నిఘావ్యవస్థలు, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నిర్వహణ,అత్యవసర స్పందన బృందాలు వంటి భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఏడీజీపీ ఆదేశించారు. అలాగే నిర్మల్ జిల్లాలోని బాసర,సోన్, సావర్గాం ప్రాంతాల్లోభక్తుల రద్దీకి అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా అదనపు ఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, కృష్ణ, సత్యనారాయణ, దీపక్, రవీందర్, ఆర్ఐ రామ్‌నిరంజన్, సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే క్విజ్ పోటీలు

తానూర్, జులై 25(ప్రజా కలం): విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడం, పోటీతత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వారి సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలతో పాటు సాధారణ విజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. మొత్తం ఏడు జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా, విశాల్ టీం విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, జ్ఞాపకశక్తి, పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇమ్రాన్ క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



# ఎటపాక మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకోవాలి

**- పోలవరం ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి**
**- స్థానిక సమస్యలపై మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేత**
**- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**
**- టిడిపి రాష్ట్ర నాయకులు ముట్వా శ్రీనివాస్ - ఎటపాక సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక , జులై 25:

ఎటపాక మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకొని పోలవరం ముంపు బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి రాష్ట్ర నాయకులు ముట్వా శ్రీనివాస్ , సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నాడు పోలవరం జిల్లా రంపచోడవరం పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసి ఎటపాక మండల సమస్యలను వివరించారు. మండల పరిధిలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం , మూడు రూములతో టాయిలెట్స్ , ఇతర సదుపాయాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనాన్ని కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం మంజూరు చేయాలని , అందులో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని , స్పెషలిస్టులను నియమించాలని , అలాగే స్థానిక ఎస్సీ బాయ్స్ హాస్టల్ కు నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని , గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్లు మంజూరు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు నాయకులు దొంతు మంగేశ్వరరావు విన్నవించారు. అంతేకాకుండా



ముమ్మిడివరం , నందిగామ , చలంపాలెం , నల్లకుంట , కిష్టవరం , గన్నవరం గ్రామాల భూములకు 2002 సంవత్సరంలో నోటిఫికేషన్ ఇచ్చారని , ఈ క్రమంలో సర్వే చేసి ఆయా భూములకు నష్టపరిహారం ఇవ్వాలని నాయకులు కోరారు. ఎటపాక మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు వారు మీడియాకు తెలిపారు. మంత్రి నారా లోకేష్ బాబును కలిసిన వారిలో టిడిపి నెల్లిపాక క్లస్టర్ ఇంచార్జ్ ఏలూరు వెంకటేశ్వరరావు , తదితరులు ఉన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**- వర్షాలు ఆశా జనకంగా లేవు ప్రత్యామ్నాలే మేలు**
**- అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ సూచన**




తల్లాడ జూలై 25, ప్రజా కలం న్యూస్

అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వ అధికారులు,వ్యవసాయ అధికారులతో కలిసి సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందవద్దని ప్రత్యామ్నాయ పంటలు వేసి వారి వారి వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవ్వాలని సర్పంచ్ రైతులను కోరారు. రైతులు చిరుధాన్యాలు, ఆయిల్ సీడ్స్, తృణధాన్యాలు, కందులు, పెసర, రాగులు,కొర్రలు తదితర పంటలు వేయాలని వారి వారి భూములకు తగిన పంటలను వేసి వ్యవసాయాభివృద్ధి చెంది లాభాలు అర్జించాలని ఈ సందర్భంగా వారు రైతులను కోరారు. అనంతరం రైతులు సిరిపురం మేజర్‌కు వెంటనే సాగునీరు విడుదల చేయాలని,అన్నారుగూడెం క్లస్టర్‌కు ఏఈఓను నియమించాలని వినతి సమర్పించారు. ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించే సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు, నాయకులు కోసూరి వెంకటేశ్వర్లు రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని అనేక ప్రాంతాలకు సాగునీరుఅందుతున్నప్పటికీ,సిరిపురం మేజర్ కాలువకు ఇప్పటికీ నీరు విడుదల కాకపోవడం వల్ల వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే రైతులు పంటలు సాగు చేసి నీటి కోసం ఆందోళన చెందుతున్నారని,తక్షణమే సిరిపురం మేజర్ కాలువకు సాగునీరు విడుదల చేసి రైతుల పంటలను రక్షించాలని అధికారులను కోరారు. అన్నారుగూడెం క్లస్టర్ అత్యంత పెద్ద వ్యవసాయ క్లస్టర్ అయినప్పటికీ, వ్యవసాయ విస్తరణ అధికారి లేకపోవడం వల్ల రైతులకు ప్రభుత్వ పథకాలు,పంటల నిర్వహణ, సాంకేతిక సూచనలు సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. అందువల్ల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్నారుగూడెం క్లస్టర్‌కు వెంటనే శాశ్వత వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు.రైతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి, సాగునీరు అందించడంతో పాటు ఏఈఓ నియామకంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు,వ్యవసాయ శాఖ అధికారి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, నీటిపారుదల శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, పంచాయితీ సభ్యులు పొన్నం కృష్ణయ్య,తుమ్మల పల్లి రమేష్,గొడ్ల దేవిడ్,మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, రాచబంటి వంశీ,లతా,గణేశుల ఆనందరావు,రైతులు బొమ్మగాని రామనాథం,పులి వెంకట నరసయ్య, ఆపతి రామారావు, గోవిందు సురేష్, కోసూరి వెంకటేశ్వర్లు, తాళ్ల జోసెఫ్,గోవిందు నరసయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**- ఆసుపత్రుల్లో అవసరమైన మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి**
**- ల్యాబ్ పరీక్షల నివేదికలు త్వరితగతిన అందించి రోగులకు సమయానికి చికిత్స అందించాలి**
**- రఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, జూలై 25(ప్రజా కలం న్యూస్ )

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, మెడికల్ వార్డులు, రోగుల నమోదుతో పాటు ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. క్యాజువాలిటీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మందులు, పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవలను సమర్థవంతంగా వినియోగించి రోగులకు అవసరమైన పరీక్షల ఫలితాలను వీలైనంత త్వరగా అందించాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు ఆలస్యమైతే చికిత్స కూడా ఆలస్యమవుతుందని, అందువల్ల సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, రోగులు కూర్చునే ఏర్పాట్లు, మౌళిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య సేవల కేంద్రాలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, పరీక్షల వివరాలు, చికిత్స విధానాలు, మందుల నిల్వల సమాచారం ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం

**చర్చలతో కేంద్ర ప్రభుత్వం-సీజేపీ ఒప్పందం**

**ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



( షాద్నగర్ జులై 25 ప్రజా కలం ప్రతినిధి ) ప్రజా సమస్యలను ప్రారంభం నుంచే చర్చల ద్వారా పరిష్కరించి ఉంటే దేశవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ఆందోళనలు నివారించేవని ఆమె అన్నారు. ప్రజల గొంతును అణిచివేయడం, నిరసనలను నిర్లక్ష్యం చేయడం కంటే సంభాషణ ద్వారా సమస్యలను పరిష్కరించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఆలస్యమైనా కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి సీజేపీతో ఒప్పందానికి రావడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, ఒప్పందంలో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో, నిర్దిష్ట కాలవ్యవధిలో అమలు చేయాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని ఆమె స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రజల గొంతును వినడం, చర్చలకు ప్రాధాన్యం ఇవ్వడం, రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, శాంతియుత ప్రజాస్వామ్య ఉద్యమాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒప్పందంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కోరారు.

# జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి:

**- రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.**



నిర్మల్ జూలై 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో శనివారం సాయంత్రం జలసిరి కార్యక్రమం, విబిజి రామ్ జి పనులు, గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట, కానీ నినాదంతో భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు ప్రారంభించామని అన్నారు. ప్రతి రైతు తమ పొలాలలో ఫామ్ పాండ్ నిర్మించుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలన్నారు. రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. విబిజి రామ్ జి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులలో దేశంలోనే ముందువరుసలో ఉన్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేద కూలీలందరికీ పని దినాలు కల్పించాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ లో ఎస్సై కొండా శ్రీహరి ఆకస్మిక వాహనాలు తనిఖీ

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**




ప్రజా కలం జులై 25 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ లో స్థానిక ఎస్సై కొండా శ్రీహరి తన సిబ్బందితో కలిసి శనివారం అకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, రహదారి ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ పత్రాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై మోటారు వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.

-కూలీల సురక్షిత రవాణా: ఓవర్ లోడింగ్ పై నిఘా....

ముఖ్యంగా వ్యవసాయ కూలీలను తరలించే ఆటోలు, ట్రాక్టర్లు, గూడ్స్ ట్రాలీలో పరిమితికి మించి ప్రమాదకర రీతిలో జనాన్ని ఎక్కించవద్దని డ్రైవర్లను ఆదేశించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా వాహనాలకు రేడియం స్టిక్కర్లు విధిగా ఉండాలని స్పష్టం చేశారు. -డ్రంక్ అండ్ డ్రైవ్ హెచ్చరికలు: మద్యం సేవించి వాహనాలు నడిపినా, అతివేగంగా ప్రయాణించినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్సై కొండా శ్రీహరి హెచ్చరించారు. ద్విచక్ర వాహన అధికారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు.

# నారపోగు వెంకటేశ్వర్లను అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..

తల్లాడ జులై 25 ప్రజా కలం న్యూస్

టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకమైన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన నారపోగు వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా శనివారం ఖమ్మంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన పుష్పగుచ్చం అందించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లను ఉప ముఖ్యమంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, వైరా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాపా సుధాకర్, సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, కాపా రామారావు, తదితరులు ఉన్నారు.

# జూలై 27న ప్రజావాణి తాత్కాలిక రద్దు

## -జిల్లా కలెక్టర్:కే.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:25 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ఈనెల 27వ తేదీ (సోమవారం) ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. సోమవారం జనాభా లెక్కలు (సెన్సస్) మరియు భూముల రీసర్వేకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి,జూలై 27న ప్రజావాణి కోసం ఐడీఓసీకి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

గజ్వేల్:25 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తొలి ఏకాదశి సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో క్రిక్కిరిసిపోయింది తెల్లవారుజాము నుంచే



స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.శ్రీలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు సుదీర్ఘమైన క్యూలైన్లో వేసి ఉన్నారు భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది,తొలి ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు టిఎండి లక్ష్మణ్, నాయకులు ఏడెల్లి శ్రీనివాస్, గందే యాదగిరి,తిరుపతి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పావురాలకు మేత వేయడంపై ఆంక్షలు



హైదరాబాద్ : హైదరాబాద్, సికింద్రా బాద్ కవల నగరాల పరిధిలో పావురాల కు విచ్చలవిడిగా మేత వేయడం వల్ల ప్రజా ఆరోగ్యం, పర్యావరణం తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని తెలంగాణ లో హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం మేత నియంత్రణకు తీసుకున్న చర్యలపై మూడు వారాల్లో సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిం చింది. జనావాసాలు, ఆసుపత్రులు, వార సత్వ కట్టడాల సమీపంలో పావురాలకు మేత వేయడాన్ని క్రమబద్ధీకరించాలని దాఖలైన ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఆగస్టు 25కి వాయిదా వేసింది. అయితే వాటికి మేత వేయటం వల్ల నష్టాలేంటి..? పావురాల అంత ప్రమాదకరమా..? ఆ విషయాలు తెలుసు కుందాం.హైదరాబాద్, సికింద్రాబాద్ నగర పరిధిలో విచ్చలవిడిగా పావురాల కు మేత వేయటంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పావురాల మేతను నియంత్రించడానికి, వాటి సంతతి పెరుగుదలను అరికట్టడానికి తీసుకున్న చర్యలపై మూడు వారాల్లోగా పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం (జులై 22) ఆదేశించింది. నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు రాధేశ్యామ్ తపాడియా దాఖలు చేసిన ప్రజాహిత పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది దీపక్ మిశ్రా కోర్టుకు తన వాదనలు వినిపిస్తూ.. నివాస ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, రద్దీగా ఉండే పబ్లిక్ ప్రాంతాలు, చారిత్రక వారసత్వ కట్టడాల సమీపంలో ఎలాంటి నిబంధనలు లేకుండా పావురాలకు మేత వేస్తున్నారని తెలిపారు. దీనివల్ల నగరంలో పావురాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాని ఆందోళన వ్యక్తం చేశారు. పావురాల మేతను నియంత్రించడంలో, ఆరోగ్యం, పర్యావరణ ముప్పులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పిటిషనర్ వాదించారు. అధికారుల తీరు రాజ్యాం గంలోని ఆర్టికల్ 14, 21 ద్వారా పౌరుల కు సంక్రమించిన జీవించే హక్కును కాల రాసేలా ఉందని ఇది పూర్తిగా చట్టవిరు ద్ధమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అనుమతి లేని ప్రదేశాల్లో మేత వేసే వారికి కఠిన జరిమానాలు విధించడం, ప్రజల్లో అవగా హన కార్యక్రమాలు నిర్వహించడం, పావురాల సంఖ్యను నియంత్రించడానికి మానవీయ, పర్యావరణ రహిత సమతుల్య పద్ధతులను అవలంబించేలా ఆదేశించాల ని పిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై తదుపరి విచారణను ఆగస్టు 25వ తేదీకి వాయిదా వేసిందిహైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పావురాల మేతపై చర్చ మొదలైంది. అవి అంత ప్రమాదకరమా..? అని ప్రజలు చర్చించుకున్నాయి. అయితే అది నిజమేనని అంటున్నారు వైద్య నిపుణులు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. నగరాల్లో ఆహారం సులభంగా దొరకడం వల్ల పావురాల సంఖ్య నియంత్రణ లేకుండా పెరిగి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది. ఆహార వ్యర్థాలు నేలపై పడి కుళ్ళిపోవడంతో పాటు పావురాల రెట్టలు భవనాలను దెబ్బతీస్తూ గాలిలో కలిసే ప్రమాదకర క్రిములకు నిలయంగా మారుతున్నాయి. పావురాల ఈకలు, ఎండిపోయిన రెట్టల నుంచి వచ్చే ధూళి గాలిలో కలవడం వల్ల మానవులకు తీవ్రమైన శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు సంభవిస్తున్నాయట.ముఖ్యంగా పావురాల సావాసం వల్ల హైపర్ సెన్సిటివిటీ ప్యానెమోనైటిస్ అనే అలెర్జీ వచ్చి అది కాలక్రమేణా ఊపిరితిత్తులను శాశ్వతంగా దెబ్బతీసే లంగ్ ఫైబ్రోసిస్‌కు దారితీస్తుందని చెబుతున్నారు. అలాగే వీటి ద్వారా వ్యాపించే సిట్టకోసిస్ అనే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల తీవ్రమైన జ్వరం, ఛాతీ నొప్పి, న్యుమోనియా వంటి సమస్యలు వస్తాయట. వీటి రెట్టలలో పెరిగే ఫంగస్ కారణంగా హిస్టోప్లాస్మో సిస్, క్రిప్టోకోకోసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చి ఊపిరితిత్తులతో పాటు నరాల వ్యవస్థ, మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతాయని అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా బాధితులకు ఈ ధూళి వల్ల శ్వాసకోశ అలెర్జీలు మరింత ఎక్కువవుతాయని చెబుతున్నారు.



# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాజశేఖర్ బాధ్యతల స్వీకారం

## -ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం - డాక్టర్ రాజశేఖర్

గజ్వేల్:25 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాజశేఖర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి, పూల గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన అన్ని ప్రధాన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా గైనకాలజీ విభాగంలో ప్రతిరోజూ 10 నుంచి 20 ప్రసవాలు నిర్వహిస్తున్నామని,క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.డయాలసిస్ విభాగంలో 10 పడకలు అందుబాటులో ఉండగా,రెండు షిఫ్టుల ద్వారా రోజుకు 10 నుంచి 20 మంది రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని తెలిపారు.కంటి వైద్య విభాగంలో ప్రతిరోజూ పరీక్షలు నిర్వహించడంతో పాటు, వారానికి 10 నుంచి 15 మందికి కంటి శస్త్రచికిత్సలు చేస్తున్నామని వెల్లడించారు.ఆర్థోపెడిక్ విభాగంలో ఎముకలకు సంబంధించిన శస్త్రచికిత్సలు, దంత వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ 400 నుంచి 500 మంది వరకు ఔట్‌పేషెంట్ (ఓపీ) సేవలు పొందుతున్నారని,ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆసుపత్రిలో తాగునీటి సమస్య, రోగుల సహాయకుల కోసం మరుగుదొడ్ల కొరత,సిబ్బంది లోటు వంటి సమస్యలు ఉన్నప్పటికీ,వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రణీత,డాక్టర్ సుశీల రత్నం,డాక్టర్ రజిత, డాక్టర్ అనిత,మాతా శిశు సంరక్షణ కేంద్రం నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నిర్మల, వీణ వకులదేవి, మేరీ పుష్ప,ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ రజిత, ఫార్మసీ ఆఫీసర్లు శశిప్రియ, మోహన్, సీనియర్ అసిస్టెంట్లు సతీష్, లలిత, భాను, కమలాకర్, సుధాకర్,హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్ దేవసాని, ఎండీ సమీర్,బాబు కనకయ్యతో పాటు ఆసుపత్రి వైద్య,నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాట విజయమే

## :ప్రజా సంఘాలు నాయకులు

## - పరీక్షల లీకేజీల నివారణకు కఠిన చట్టాలు, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చేయాలని డిమాండ్

గజ్వేల్:25జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి, యువజన ఉద్యమాల విజయమని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు.దేశ భవిష్యత్తుకు పునాదులైన విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్,దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, జనసమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీరుడు స్వామి, మాల ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు చిప్పల యాదగిరి, ఆల్ మాల స్టూడెంట్స్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్ మాట్లాడుతూ,పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అరికట్టేలా కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.లీకేజీలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధించడంతో పాటు,ప్రత్యేక కోర్టుల ద్వారా వేగవంతమైన విచారణ జరిపి త్వరితగతిన శిక్షలు అమలు చేయాలని కోరారు.ప్రశ్నపత్రాల లీకేజీల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని,ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించిన వారు,విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ వారికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

# సంగారెడ్డిలో రాహుల్ గాంధీ విక్టరీ ర్యాలీ.

## పాల్గొన్న ఏఐసిసి సెక్రటరీ జెట్టి కుసుమ కుమార్, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి జులై 25( ప్రజా కలం):

రాహుల్ గాంధీ, విద్యార్థుల పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేశారని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డి ఐబీ గెస్ట్ హౌస్ నుంచి ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్ నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పోరాటం కారణంగా దేశ ప్రజలు,విద్యార్థుల బలోపేతం అవుతారు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే అందుకు ఉదాహరణ న్నారు. రాహుల్ గాంధీ పోరాటం వల్లనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు అన్నారు. మోడీ ఇంటి ముందు ధర్నా చేసిన తర్వాత నే ఉద్యమం ఉధ్రుతమైంది అన్నారు. 12 యేళ్ళ పరిపాలన అని మిఠాయిలు పంచుకున్నారు.. కానీ బీజేపీ ప్రభుత్వం వల్ల జరిగిన నీట్ పేపర్ లీక్ తప్పిదం వల్ల 14 మంది చనిపోయారు. దేశం లోని విద్యార్థుల అవస్థలు చూసి రాహుల్ గాంధీ వీధి పోరాటాలు మొదలు పెట్టారు అని అన్నారు. ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి, ధర్మేంద్ర ప్రధా న్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు అన్నారు. రాహుల్ గాంధీ వొత్తిడి తో కేంద్ర మంత్రి గద్దె దిగిపోయారు అన్నారు. దేశం లోని వేలాది మంది విద్యార్థులు జంతర్ మంతర్ లో ఉద్యమం చేశారు అన్నారు. రాహుల్ గాంధీ కొట్లాడినందుకే మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశ ప్రజలు సుఖ శాంతులతో, భద్రత తో , క్షేమంగా ఉండాలంటే ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ కావాలి రాహుల్ గాంధీ ఎప్పు డూ పిలుపు ఇచ్చి నా... మా సంగారెడ్డి ప్రజలు ఆందోళన కు సిద్దం.. అన్నారు. రాహుల్ గాంధీ చెప్పితే కార్యక్రమాలు చేయడం కాదు, రాహుల్ గాంధీ రోడ్ మీదికి వస్తె మనం రావాల్సిందే రాహుల్ గాంధీ కాంగ్రెస్ కార్యకర్తలకుయజమాని..ఆయనకు సమస్య రానిస్తమౌలిపారు. రాహుల్ గాంధీ ప్రధాన అయ్యే వరకు మన పోరాటం... మన ఆరాటం కొనసాగుతుంది అన్నారు. రాహుల్ గాంధీ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అందరం సిద్దంగా ఉంటాం అన్నారు. ధర్మేంద్ర ప్రధా న్ రాజీనామా చేయడం బీజేపీ కి ఒక గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జెట్టి కుసుం కుమార్ ఏఐసిసి సెక్రటరీ మాట్లాడుతూ ఏఐసిసి పిలుపునిచ్చిన కార్యక్రమాల కంటే ఎక్కువ గా జగ్గారెడ్డి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు అని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం... దేశ కోసం త్యాగం చేసిన కుటుంబం గుర్తు చేశారు. లాల్ బహదూర్ శాస్త్రి రైల్ ప్రమాదం జరిగితే ఎవరు డిమాండ్ చేయకముందే, రైల్వే మంత్రి గా రాజీనామా చేశారు అన్నారు. మాధవ్ రావ్ సింధియా, విమాన ప్రమాదం జరిగితే పౌర విమానయాన శాఖ మంత్రి గా రాజీనామా చేశారు అన్నారు.



# మెదక్ కే పరిమితమౌతున్న హరీష్

## - పార్టీలో రసవత్తరంగా చర్చ

మెదక్ : హరీష్ రావు సొంత నియోజక వకర్గం సిద్ధిపేటలో చేసిన పాదయాత్ర ఇప్పుడు హాట్ టాపిక్. కేవలం పదిహేను కిలోమీటర్ల చేసిన పాదయాత్రతో రాష్ట్రం మొత్తం చూపు తన వైపునకు తిప్పుకున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ట్రబుల్ షూటర్ గా, పక్కా మాస్ లీడర్ గా తన్నీరు హరీష్ రావుకు ఉన్న క్రేజ్, క్యాడర్ బేస్ ప్రత్యేకం. ఉద్యమ సమయం నుంచి నేటి వరకు పార్టీకి ఏ కష్టం వచ్చినా ముందు వరుసలో నిలబడి పరిష్కరించడం ఆయన శైలి. తాను ఎప్పుడూ ఉన్నత పదవులకో, ఆధిప త్యానికో ఆశపడలేదని, అధినాయకత్వ పు నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఆయన ఎన్నో సార్లు స్పష్టం చేశారు. అయినప్పటికీ, బీఆర్ఎస్ శ్రేణులను బలహీనపరచడానికి, అధినాయకత్వానికి -హరీష్‌రావుకు మధ్య అనుమానాల బీజాలు నాటడానికి ప్రత్యర్థి వర్గాలు నిరంతరం విచిత్రమైన ఊహాగానాలను సృష్టిస్తూనే ఉంటాయి. ఈ రాజకీయ సమీకరణల వల్లే కావచ్చు.. ప్రస్తుతం హరీష్ రావు పాత్రను అధినాయకత్వం కేవలం తన సొంత నియోజకవర్గానికో, ఉమ్మడి మెదక్ జిల్లాకో పరిమితం చేస్తోంది.రాజకీయాల్లో క్షేత్రస్థాయి బలం ఉన్న నాయకుడి పవర్ ఏంటో హరీష్ రావు ఇటీవలి తన సిద్దిపేట పాదయా త్రల ద్వారా మరోసారి నిరూపించారు. కాళేశ్వరం నీళ్లు, రైతాంగ సమస్యలపై ఆయన కేవలం ఒక మండల స్థాయిలో పిలుపునిస్తేనే వేలాదిగా జనం తరలి వచ్చారు. ఏ మీడియా బిల్డప్‌లు, సోషల్ మీడియా ప్రచారాలు లేకుండా నేరుగా ప్రజలతో ఉండే ఈ లైవ్ కనెక్టివిటీ యే ఆయన అసలైన బలం. సోషల్ మీడియా హడావుడికే పరిమితమైన నేతల మధ్య, రోడ్డెక్కి పోరాటం చేసే మాస్ లీడర్‌గా ఆయనకున్న గుర్తింపు చెక్కుచెదరలేదు. అయితే, ఈ స్థాయి క్రేజ్ చూసిన ప్రతిసారీ సొంత పార్టీలోనే కొందరు వ్యతిరేకులు ఆయనపై ముద్రలు వేయడం, ఆయన సైలెంట్ అయితే పార్టీపై అలిగారని ప్రత్యర్థులు ప్రచారం చేయడం ఒక పరిపాటిగా మారింది.బీఆర్ఎస్ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పునర్వైభవం కోసం పోరాడుతున్న తరుణంలో, హరీష్ రావు సేవలను కేవలం ఒక జిల్లాకే పరిమితం చేయడం వ్యూహాత్మక తప్పిదమేనని భావిస్తున్నారు. హరీష్ రావుకు ఎలాంటి సరిహద్దు ఆంక్షలు విధించకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బాధ్యతలు అప్పగిస్తే బీఆర్ఎస్ క్యాడర్‌లో వచ్చే ఊపు అసాధారణంగా ఉంటుంది. తెలంగాణలోని ప్రతి నియోజకవర్గం లోనూ ఆయనకు అభిమానులు, అనుచరులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై నిలదీయడం లో గానీ, క్షేత్రస్థాయిలో కేడర్‌ను సమా యత్తం చేయడంలో గానీ హరీష్‌కున్న రాజకీయ చాకచక్యం అపారమైనది. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి బీఆర్ఎస్ అధినాయకత్వం వెనుకంజ వేయడానికి అంతర్గత కుటుంబ,



వార సత్వ రాజకీయ సమీకరణలే ప్రధాన కారణమని అందరికీ తెలుసు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ఉన్నందున , హరీష్ రావు మాస్ ఇమేజ్ దాన్ని డామినేట్ చేస్తుందేమోననే ముందస్తు ఆందోళనలు, భయాలు ఉండవచ్చు. వారి అంతర్గత ప్రాధాన్యతలు ఏవైనప్పటికీ, అధికారంలో లేని సమయంలో పార్టీకి అత్యంత అవసరమైన అస్త్రాన్ని సిద్ధంగా పెట్టుకుని పూర్తిస్థాయి లో వాడుకోకపోవడం గులాబీ దళానికి తీవ్ర నష్టం కలిగిస్తుందనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కోవాలన్నా, కిందిస్థాయి కార్యకర్తల్లో ఉత్సాహం నింపాలన్నా హరీష్ రావుకు స్వేచ్ఛాయుతమైన రాష్ట్ర స్థాయి బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజా సమస్యలపై పోరాడే శక్తి, పక్కా వ్యూహాలు రచించే నైపుణ్యం ఉన్న నాయకుడికి పరిమితులు విధించడం వల్ల పార్టీ తన సొంత బలాన్నే తగ్గించుకున్నట్లవుతోంది. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకత్వం ధైర్యం చేసి, హరీష్ రావును రాష్ట్రవ్యాప్త పర్యటనలకు, పోరాటాలకు నాయకత్వం వహించేలా ముందువరుసలో నిలబడితేనే.. తెలంగాణలో గులాబీ జెండా మళ్లీ పూర్తిస్థాయిలో ఊపందుకుంటుంది.

## మంఖాల్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన రంగారెడ్డి జిల్లా డీఈఓ వెంకటేశ్వర్లు మహేశ్వరం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కాస్నా నాయక్

మహేశ్వరం, జూలై 25 (ప్రజా కలం )

మహేశ్వరం మండలం మంఖాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ అధికారి



(ఎంఈఓ) కాస్నా నాయక్ శనివారం సందర్శించారు. పాఠశాలలో విద్యా బోధన, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. తరగతి గదులను సందర్శించిన అధికారులు విద్యార్థులతో మాట్లాడి వారి మేధా శక్తిని పరిశీలించారు. ఉపాధ్యాయులను అడిగి బోధన విధానం, విద్యార్థుల హాజరు, విద్యా పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అధికారులు సూచించారు. విద్యార్థుల చదువు పై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా బోధించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన అధికారులు అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా పాఠశాల నిర్వహణ సరైన విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక సౌకర్యాలతో కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మహేశ్వరం మండల ఎంపీడీవో ఎన్ శారద గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



మహేశ్వరం, జులై 25, (ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రమైన గ్రామ పంచాయతీ మహేశ్వరంలో ప్రతి రోజు గ్రామ ప్రజలు వారివారి ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ నిమిత్తం సబ్ రిజిస్టర్, ఎంపీడీవో కోర్ట్ పనుల నిమిత్తం తరుచూ వచ్చే ప్రజల కనీస అవసరాలైన కాల కృత్యాలు తీర్చుకొనుటకు టాయిలెట్లు అందుబాటులో లేని విషయం దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణానికి శనివారం నాడు మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) ఎన్. శారద, గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పాలక వర్గ సభ్యులతో కలిసి ఎం.పి.డి.ఓ కార్యాలయ ప్రాంగణంలో కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణ పనులకు ముగ్గు వేసి శంకుస్థాపన చేశారు. ఎంపిడిఓ ఎన్. శారద మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పరిశుభ్రత లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం జరుగుతోందన్నారు. కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రజలు వాటిని బాధ్యతాయుతంగా వినియోగించి పరిశుభ్రంగా నిర్వహించాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, గ్రామ పంచాయతీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ మహేశరం పరిధిలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము ప్రస్తుతం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు నిర్వహిస్తున్నందున, ఇట్టి కార్యాలయమునకు రోజువారీ ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ నిమిత్తం ఎంపీడీఓ కార్యాలయమునకు మరియు కోర్ట్ పనుల నిమిత్తం తరుచూ వచ్చే ప్రజల కనీస అవసరాలైన కాల కృత్యాలు తీర్చుకొనుటకు టాయిలెట్లు అందుబాటులో లేని విషయం ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిశుభ్రమైన కనీస వసతులు కల్పించడం గ్రామ పంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సాధారణ ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో ఉండేలా ఈ యొక్క ఆధునిక కమ్యూనిటీ టాయిలెట్లను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్ రెడ్డి వార్డు సభ్యులు ఆకుల వీరిబాబు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, ఆవులకాడి శ్రీశైలం, కాంట్రాక్టర్ శ్రీ ఎం.రాజు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కోమటికుంట చెరువు బీటీ రోడ్డు అభివృద్ధికి మరో ముందడుగు

### ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, జులై 25,(ప్రజా కలం)

రూ.25 లక్షల వ్యయంతో మంజూరైన హైమాత టెంపుల్ నుండి కోమటికుంట చెరువు వరకు బీటీ రోడ్డు పనులను ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి బడంగ్‌పేట్ సర్కిల్-16 ఏఈ హరీష్, డిఈ హరిణి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రహదారి పనులను త్వరలోనే ప్రారంభించి, నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. అనంతరం బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారు స్థానిక పోచమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరమని స్థానికులు కోరగా, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి రూ.25 లక్షల బీటీ రోడ్డు మంజూరుకు కృషి చేసిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి గారికి, అలాగే మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కి బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫ్యూచర్ సీటీ ఇండ్ల స్థలాల కేటాయింపులో జిల్లా జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- త్వరలో అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు
- టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి
- మహేశ్వరం మండల అధ్యక్షుడిగా దోమ యాదగిరిరెడ్డి - ప్రధాన కార్యదర్శిగా ముడావత్ కభీర్
కందుకూరు మండల అధ్యక్షుడిగా పెద్ది సాంబశివరావు ప్రధాన కార్యదర్శిగా అలూరి గణేష్,

మహేశ్వరం, జులై 25,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సీటిలో జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇండ్ల స్థలాలలో మొదటి ప్రాధాన్యత రంగారెడ్డి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అవకాశాలు కల్పించాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి కోరారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజె ఐజేయు) మహేశ్వరం, కందుకూరు మండలాల నూతన కార్యవర్గాల సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఫ్యూచర్ సీటిలో హైద్రాబాద్ ప్రాంత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నందున. అదే ప్రాంతంలో ఉన్న రంగారెడ్డి జిల్లాలోని గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న అర్హులైనవారందరికి కుడా




ఇండ్ల స్థలాలను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కార్పొరేట్ అసుపత్రుల్లో పనిచేసే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో సహ టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ కృషి చేస్తున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, యూనియన్ ద్వారా గతంలో హెల్త్ ఫాలసీ గడువు ముగిసిందని త్వరలోనే యూనియన్ సభ్యులందరికి 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం త్వరలో కల్పించనున్నట్లు హామి ఇచ్చారు. ఆరోగ్యభీమా, జీవిత భీమా గ్రూపులవారిగా చేసుకునేలా ప్రయుత్నాలు కోనసాగించాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె రాజీలేని పోరాటం చేస్తుందని టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్ష్యకార్యదర్శులు సలీంపాషా, మేకల సత్యనారాయణలు అన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపై తమ సంఘం నిరంతరం పనిచేస్తుందని అందులో భాగంగా అర్హులైన జర్నలిస్టులకు, అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు అందెలా కృషిచేస్తున్నామన్నారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేశ్వరం మండల అధ్యక్షుడిగా దోమ యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముడావత్ కభీర్ చౌహాన్, కోషాధికారిగా గాజుల నర్సింహ్మారావు, కందుకూరు మండల అధ్యక్షుడిగా పెద్ది సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా అలూరి గణేష్, కార్యదర్శిగా కోరెక్క రమేష్, కోషాధికారిగా వెంకట్ నారాయణ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జిల్లాకార్యవర్గ సభ్యులు కటెకొమ్ముల జగన్ రెడ్డి, వేముల కృష్ణ, కోటగల్ల రాజ్ కుమార్, శశిపాల్ రెడ్డి, పాండు యాదవ్. బొక్క సుధాకర్ రెడ్డి, నీలం శ్రీరాములు. బొక్క బాల్ రెడ్డి, సభ్యులు పల్స నర్సింహ్మాగౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్స్ కాలనీ డివిజన్ నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

మహేశ్వరం,జులై 25, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. డివిజన్ పరిధిలో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి



నిరంతరం అందుబాటులో ఉంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్ రాజ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ పురోగతికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ చిక్కుళ్ళ శివప్రసాద్ ,డివిజన్ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలీ యూత్ ప్రెసిడెంట్ యూనున్, సీనియర్ నాయకులు షఫీ భాయ్,జనార్దన్ గౌడ్, కరీం,రాజశేఖర్,అప్పారావు, మహిళా ప్రెసిడెంట్ అరుణ, సుశీల, రవళి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన అర్జున్ భూమిజ్

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసు

శంషాబాద్, జులై 25,( ప్రజా కలం )

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో శనివారం సాయంత్రం ఎన్ హెచ్ -44 రహదారిపై ఉన్న మదనపల్లి పాత తండా 'యు-టర్న్' సమీపానికి చేరుకున్నాడు. శంషాబాద్ వైపు నుండి షాద్‌నగర్ వైపు వెళ్లేందుకు అతను ఎన్ హెచ్ -44 రహదారిని దాటుతుండగా, అదే సమయంలో శంషాబాద్ నుండి షాద్‌నగర్ వైపు వేగంగా వస్తున్న ఒక గుర్తుతెలియని వాహనం డ్రైవర్, తన వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి అర్జున్ భూమిజ్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత వాహనాన్ని ఆపకుండానే అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో అర్జున్ భూమిజ్ తల, కాళ్లు, చేతులకు తీవ్రమైన గాయాలై, అధిక రక్తస్రావం జరగడంతో అక్కడికక్కడే మరణించాడు. అనంతరం, ఫిర్యాదుదారు మృతుని మృతదేహాన్ని హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఫిర్యాదుమేరక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునామని శంషాబాద్ పోలీసులు తెలిపారు.



# పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు

## నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు - సీపీ రష్మీ పెరుమాళ్

## పేదల రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న నిందితుడిపై కఠిన చర్యలు

గజ్వేల్:25 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్న అక్రమ వ్యాపారి బచ్చు రత్నాకర్ (46)పై పీడీ (ప్రివెంటివ్ డిటెన్షన్) యాక్ట్ నమోదు చేసి, శనివారం చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు సిద్దిపేట పోలీసు కమిషనరేట్ అధికారులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, బచ్చు రత్నాకర్ ఎలాంటి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా తెలంగాణ రాష్ట్ర పీడీఎస్ నియంత్రణ ఉత్తర్వులు--2016, అవసర వస్తువుల చట్టం--1955 నిబంధనలను ఉల్లంఘిస్తూ రేషన్ కార్డుదారులు,రేషన్ డీలర్ల నుంచి తక్కువ ధరలకు పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నాడు. అనంతరం రాయిపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని వీరభద్ర రైస్ మిల్లులో నిల్వ ఉంచి, రీసైక్లింగ్ చేసి,బహిరంగ



మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో 2024లో రెండు, 2026లో నాలుగు అక్రమ రవాణా కేసులు నమోదైనప్పటికీ,తన కార్యకలాపాలను కొనసాగించినట్లు అధికారులు తెలిపారు. అతని నేర చరిత్ర, సేకరించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం ప్రజా ప్రయోజనాలు,పేదల ఆహార భద్రత దృష్ట్యా సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నష్టం కలిగిస్తూ పేదల రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించే అక్రమ వ్యాపారులపై భవిష్యత్తులో కూడా కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు.



## రెడ్లరేపాకలో మద్యం నిషేధిస్తూ తీర్మానం

వలిగొండ జూలై 25 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నట్లు గ్రామస్తుల సమక్షంలో శనివారం గ్రామ సభలో తీర్మానం చేశామని సర్పంచ్ దేశబోయిన బాలస్వామి తెలిపారు.గ్రామంలో ఉన్న బెల్టు షాపుల్లో వచ్చే నెల 15 నుంచి పూర్తిగా మద్యం అమ్మకాలు చేపట్టవద్దని,ఎవరైనా మద్యం అమ్మకాలు చేపడితే భారీ జరిమానా విధిస్తామని తెలిపారు.మద్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పూర్తిగా మద్యపానాన్ని నిషేధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రసూల్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదినం కాదు... జనహితానికి అంకితం!

## -రోగులకు చేయూత.. ప్రకృతికి తోడుగా

## - సేవా సందేశం చాటిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా.







వేములవాడ, జూలై 25 ( ప్రజా కలం ప్రతినిధి):

నేటి సమాజంలో జన్మదినం అంటే కేక్ కటింగ్‌లు, పూల బొకేలు, శుభాకాంక్షల సందడి అనే భావన బలపడుతున్న వేళ... ఆ వేడుకకు సామాజిక బాధ్యతను జోడించి ఆదర్శంగా నిలిచారు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా తన జన్మదినాన్ని వ్యక్తిగత సంబరంగా కాకుండా సేవా దినోత్సవంగా మార్చి, సమాజానికి అవసరమైన రెండు ముఖ్యమైన సందేశాలను ఆచరణలో చూపించారు ఒకటి మానవసేవ...మరొకటి పర్యావరణ పరిరక్షణ.

**రోగుల ముఖాల్లో చిరునవ్వులు......**

వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధలో ఉన్న వారికి ఓదార్పు, ఆప్యాయత కూడా ఒక మందులాంటిదేనని నిరూపిస్తూ ప్రతి రోగిని పరామర్శించారు. లాయక్ పాషా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆసుపత్రి వాతావరణంలో ఆత్మీయతను నింపింది.

**మొక్క నాటితేనే భవిష్యత్తుకు భరోసా...**

అనంతరం జర్నలిస్టు కాలనీలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే భారతీయ సూక్తిని గుర్తు చేస్తూ, చెట్లను కాపాడితే అవే మానవాళిని కాపాడతాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అడవుల క్షీణత వంటి సమస్యలను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి జన్మదినాన్ని ఒక మొక్కతో ప్రారంభించే సంస్కృతి రావాలని ఆకాంక్షించారు.

**వేడుకల కంటే విలువైన సేవ...**

సహచర జర్నలిస్టులు, స్నేహితుల సమక్షంలో అగ్రహారంలోని 'శ్రీ' కన్వెన్షన్ ఫంక్షన్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించినప్పటికీ, ఆ వేడుకలకు



అసలైన అందాన్ని తీసుకొచ్చింది సేవా కార్యక్రమాలే వ్యక్తిగత ఆనందాన్ని సమాజంతో పంచుకోవడమే నిజమైన వేడుక అనే సందేశాన్ని లాయక్ పాషా తన ఆచరణతో చాటిచెప్పారు.

**జర్నలిస్టు బాధ్యతకు నిలువెత్తు నిదర్శనం...**

వార్తలను ప్రజల ముందుకు తీసుకురావడం మాత్రమే కాదు... సమాజంలో మార్పుకు మార్గనిర్దేశం చేయడం కూడా జర్నలిస్టు బాధ్యతేనని లాయక్ పాషా మరోసారి నిరూపించారు. ప్రజా సమస్యలపై కలం పట్టే జర్నలిస్టు, సమాజ హితానికి చేతలు కూడా కలపాలనే సందేశాన్ని ఆయన కార్యక్రమాలు స్పష్టంగా తెలియజేశాయి.

**సేవతో స్ఫూర్తి... సమాజానికి సందేశం...**

జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా యువతకు, సామాజిక సంస్థలకు లాయక్ పాషా స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ప్రత్యేక రోజులను సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చుకుంటే సామాజిక మార్పు మరింత వేగంగా సాధ్యమవుతుందని ఆయన కార్యక్రమాలు చాటిచెప్పాయి.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, సీనియర్ పాత్రికేయులు తాహర్ పాషా, రేగుల రాంప్రసాద్, కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో పలువురు జర్నలిస్టులు పాల్గొని లాయక్ పాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## యావత్ భారత విద్యార్థి లోకానికి అభినందన సందేశం...బోయి వెంకటరమణ

అంబర్పేట్ జూలై 25(ప్రజాకలం న్యూస్)



నీట్ పేపర్ లీక్ కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు,కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో సుమారు 30 రోజుల పాటు నిరంతర ఉద్యమం నిర్వహించి,తన లక్ష్యసాధనలో విజయాన్ని సాధించిన మా చిన్న తమ్ముడు అభిజిత్ డివక్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు అంబర్పేట్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బోయి వెంకటరమణ. ఈ మేరకు శనివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.వారు మాట్లాడుతూ మీ పోరాట స్ఫూర్తి, ధైర్యం,నిబద్ధత సామాజిక న్యాయం పట్ల మీ అంకితభావం ప్రశంసనీయం. మీరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే యువ నాయకుడిగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. భవిష్యత్తులో దేశానికి గొప్ప నాయకత్వాన్ని అందించే స్థాయికి ఎదగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. ఈ విజయానికి కృషి చేసిన కాక్‌రోచ్ జనతా పార్టీ (సిజెపి) బృందంలోని ప్రతి సభ్యునికీ నా ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు. మీరు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం రాజ్యాంగ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసే దిశగా నిరంతరం ముందుకు సాగాలని బోయి వెంకటరమణ ఆకాంక్షించారు.

## కూకట్ పల్లి నూతన సీఐ కి కలిసిన కర్క నాగరాజు

కూకట్ పల్లి, జులై 25, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నూతన సీఐగా ఇటీవల పదవి భాధ్యతలు చేపట్టిన డి స్వామి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కర్క నాగరాజు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి పూల మొక్క మరియు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా బి ఆర్



అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ స్వామి గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కర్క నాగరాజు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సి ఐ అంకితభావంతో, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం లో నిబద్ధతో కూకట్ పల్లి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు జక్కుల అశోక్, ఐ సి డి కంటైనర్ యూనియన్ నాయకులు జగన్, కర్క మహేష్, రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల సీఐ రవి పై సిపి సజ్జనార్ కార్యాలయంలో ఫిర్యాదు

### తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం, జులై 25, (ప్రజా కలం )

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్న డిఆర్డిఓ ద్వారా ఎంపికైన 38 మంది ట్రైబుల్ విద్యార్థినిల విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న సర్టిఫికెట్లు ఇవ్వనందుకు ధర్నా చేపట్టిన ఏబీవీపీ నాయకులు గణేష్ మోడీ విశాల్ నాయక్ విద్యార్థినిల పట్ల విద్యార్థినిల తల్లిదండ్రుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఆదిభట్ల సీఐ రవి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. గత నెల డిసిపి కి హైదరాబాద్ సిపి సజ్జనార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, సోషల్ మీడియా కన్వీనర్ గణేష్ మోడీ,విశాల్ నాయక్, అడ్వకేట్, విద్యార్థులు పాల్గొన్నారు.



## దళిత బీజేపీ కౌన్సిలర్ షాపు కూల్చివేతపై

# జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్

### - వేములవాడ ఘటనపై కలెక్టర్, ఎస్పీ, దేవాదాయ కమిషనర్‌కు నోటీసులు.

### - 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు..

### - బాధితుడి ఫిర్యాదుపై కమిషన్ చర్యలు..

వేములవాడ, జులై 25 ( ప్రజా కలం ప్రతినిధి) :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో దళిత బీజేపీ కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం షాపు కూల్చివేత ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ స్పందించింది. ఘటనను తీవ్రంగా పరిగణించిన కమిషన్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేసింది. షాపు కూల్చివేతకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, బాధితుడి ఫిర్యాదుపై విచారణ పురోగతి తదితర అంశాలతో కూడిన సమగ్ర నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను కమిషన్ ఆదేశించింది.గత నెలలో వేములవాడ 17వ వార్డు బీజేపీ కౌన్సిలర్, దళిత నాయకుడు కొండ్లెపు ముత్యం నిర్వహిస్తున్న షాపును ఆలయ అధికారులు, సిబ్బంది తొలగించిన విషయం తెలిసిందే. తాను దళితుడిననే కారణంతోనే కక్షపూరితంగా తన షాపును లక్ష్యంగా చేసుకుని కూల్చివేశారని ముత్యం ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. దీంతో



గత నెల 20న జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించారు.

ఫిర్యాదును పరిశీలించిన కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, ఘటనపై పూర్తి వివరణతో కూడిన నివేదికను 15 రోజుల్లోగా అందజేయాలని ఆదేశించారు. శనివారం 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం, బిజెపి కౌన్సిలర్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ

గత నెల రోజులుగా షాపు ఖాళీ చేయాలని ఆలయ అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ వచ్చి వేధింపులకు గురి చేశారని బాధితుడు ఆరోపించారు. నెల 4వ తేదీన డీఈఓ భాస్కర శర్మ ఆధ్వర్యంలో సుమారు 20 మంది అధికారులు, సిబ్బంది వచ్చి తన షాపును పూర్తిగా ధ్వంసం చేసి సుమారు రూ.1 లక్ష మేర నష్టం కలిగించారని తెలిపారు.అనంతరం మీడియాకు "ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం" పేరుతో దేవాలయం ముందు ఆక్రమణ తొలగించామని ప్రకటించారని, అయితే ఆ విభాగాన్ని ఎవరు ఏర్పాటు చేశారో, ఏ అధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారో స్పష్టత లేదని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. 2020లో శుభ్రం వెల్ఫేర్ సొసైటీ సునీల్ మిశ్రా అనే వ్యక్తి సులభ్ కాంప్లెక్స్‌ను మున్సిపాలిటీ ఒప్పందం ద్వారా కేటాయించిందని, ఆ స్థలం మున్సిపల్ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. దేవాలయానికి సంబంధం లేని స్థలాన్ని దేవాలయ భూమిగా పేర్కొంటూ ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా షాపు తొలగించారని ఆరోపించారు.

మోచి కులం పేరుతో అవమానించారని, దళితుడిననే కారణంతో కక్షసాధింపుకు పాల్పడి, కులం పేరుతో దూషించడంతో పాటు ఆర్థికంగా నష్టపరిచారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.16వ వార్డు కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత నెలలో 20 నుంచి 30 మంది ఆలయ అధికారులు, సిబ్బంది షాపు వద్దకు వచ్చి ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడ్డారని, తమ సమక్షంలోనే దౌర్జన్యానికి దిగారని తెలిపారు.

ఈ ఘటనపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, డీఎస్పీ, పట్టణ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆలయ ఈవోపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దీంతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దీనిపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసి, 15 రోజుల్లో కేసు నమోదు, విచారణ, బాధితుడికి నష్టపరిహారం అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు వంగల శ్రీనివాన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు మైలారం శ్రీనివాస్, నాయకులు బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజ్యం తో పాటు తదితరులు ఉన్నారు.



Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)

5th and 7th Floor, Loknayak Bhawan
Khan Market, New Delhi-110003
Toll Free No. 1800 11 8888
Website: www.ncsc.nic.in

File No. APCR/IP/TG/2026/338362

Date : 24/07/2026

**Notice**

To,

The Commissioner/Director of Endowments
Endowments Department,
Govt. of Telangana
Email: secy_fp_fin@telangana.gov.in, endowments.telangana@gmail.com, info@endowments.com

The Collector & District Magistrate
District Rajanna Sircilla
Telangana
Email: collector-rsl@telangana.gov.in

The Superintendent of Police
District Rajanna Sircilla
Telangana
Email: spsircilla@gmail.com

Sub: Representation dated 20.07.2026 received from Shri Kondepu Muthyam S/o Shri Lakshmirajyam, R/o H.No.9-8-90/B, situated Opposite Bhimeshwara Temple, Vemualwada Town and Mandal, District Rajanna Sircilla, Telangana regarding caste abuse.

Sir/Madam,

Whereas a Complaint/information has been received by the National Commission for Scheduled Castes from Shri/Smt Kondepu Muthyam S/o Shri Lakshmirajyam, dated: 20/07/2026 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338 of the Constitution of India.

You are hereby requested to submit action taken report to the undersigned within 15 Days of receipt of this notice either by NCSC Portal/post/email (email : kavita.kumari@ncsc.gov.in ) or in person in the following format.

| S.No. | Date of Incident/ Thana and Brief details & nature of crime | Name & Address of Victim | Name of all Accused | Details of Action | | | Details of Compensation Amount given to Victim & date as per PoA Act and Rules by District Magistrate/Collector |
|---|---|---|---|---|---|---|---|
| | | | | FIR no & Date and Sections | No. of accused arrested & date | No. & date of Charge sheet Section of final report | |
| | | | | | | | |

Full detailed report to be given in an annexure.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred on it under Article 338 of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

Encls: As above.

Yours faithfully

Dr. R. Stalin
Deputy Director

Copy for information :
Shri Kondepu Muthyam S/o Shri Lakshmirajyam,
R/o H.No.9-8-90/B, situated Opposite Bhimeshwara Temple,
Vemualwada Town and Mandal,
District Rajanna Sircilla, Telangana

# ఊరూరా 'జలసిరి'.. నీటి సంరక్షణ ఒక ఉద్యమం కావాలి

## - ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి.. గ్రామాల్లో విస్తృతంగా 'జలసిరి' పనులు
## - ఇంటికో ఇంకుడు గుంత.. ఊరికో ఊటకుంట: 'జలసిరి'పై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

**నిజామాబాద్, జూలై 25 : (ప్రజా కలం ప్రతినిధి)**

నిజామాబాద్ ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు, డీ.ఆర్.డీ.ఓలు, జెడ్పీ సీ.ఈ.ఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో, ఎం.పీ.డీ.ఓలతో మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీ.ఈ.ఓ దివ్యదేవరాజన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో వీబీజీ రామ్–జీ ( విబిజి–ఆర్ఏఎం– జి) పథకం కింద గ్రామాల్లో



ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విరివిగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు.

గ్రామ సభలను నిర్వహిస్తూ ఈ పనుల ఆవశ్య కత గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికా బద్దంగా కృషి చేయాలన్నారు.

రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వీబీజీ రామ్–జీ పథకం కింద ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విరివిగా జలసిరి కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు.

ఈ పనుల పరిశీలన కోసం మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏ.ఈ, పంచాయతీరాజ్ ఏ.ఈ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.ఓ, ఏ.పీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసి, వారి అధ్వర్యంలో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

ప్రతీచోట పండగ వాతావరణంలో జలసిరి కార్యక్రమాలు అమలు జరగాలని, ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కూలీలకు చేతినిండా పని కల్పిస్తూ, పనిదినాల లక్ష్యాన్ని సాధించడంతో పాటు నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని హితవు పలికారు. వీబీజీ రామ్–జీ పథకం కింద 318 రకాల పనులను చేపట్టవచ్చని, అయితే ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో చర్చించుకుని చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా నిలువాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 25:

నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవీదేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్‌లకు జిల్లా ఉన్నతాధికారులు, న్యాయశాఖ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు చేరుకున్న హైకోర్టు న్యాయమూర్తులు ముందుగా



స్థానిక రోడ్లు, భవనాల శాఖ (ఆర్&బి) అతిథి గృహానికి చేరుకున్నారు. అక్కడ వారికి పోలీసులు ఘనంగా గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి (జిల్లా జడ్జి) జీవీఎన్. భరత లక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారికి పూలమొక్కలు అందించి జిల్లా తరఫున సాదరంగా స్వాగతం పలికారు. న్యాయమూర్తులను కలిసిన వారిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయశాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ల ప్రతినిధులు కూడా ఉన్నారు.అనంతరం, అతిథి గృహంలో జిల్లా జడ్జి, పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులతో హైకోర్టు న్యాయమూర్తులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. జిల్లాలోని పలు కీలకమైన అధికారిక, న్యాయపరమైన అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

# గోదావరి పుష్కరాలు-2027

## పోలీస్ శాఖ ముందస్తు భద్రతా కసరత్తు ప్రారంభం!
## - భక్తుల సురక్షిత పుష్కర స్నానాలే లక్ష్యం: ఏడీజీపీ మహేష్ భగవత్ కీలక ఆదేశాలు
## - గోదావరి పుష్కరాలకు ఇప్పుడే యాక్షన్ ప్లాన్: రంగంలోకి తెలంగాణ పోలీస్ బాస్‌లు



నిజామాబాద్, జులై 25: (ప్రజా కలం ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లాలో రాబోయే గోదావరి పుష్కరాలు,2027ను భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సురక్షితంగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఇప్పటి నుంచే ఏర్పాట్లను వేగవంతం చేస్తోంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, ఐపీఎస్ గోదావరి పరివాహక ప్రాంతాల పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టారు. సమావేశంలో పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ,భక్తుల రద్దీ నిర్వహణ, అత్యవసర సేవల సమన్వయం, విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థల బలోపేతం తదితర అంశాలపై సవివరంగా చర్చించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రెంజల్,మెండోరా, ఏర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పుష్కర ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యేకంగా సమీక్షించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తాత్కాలిక పోలీస్ ఔట్‌పోస్టుల ఏర్పాటు, ఆధునిక సౌకర్యాలతో కమాండ్ అండ్ కంట్రోల్ హాల్ నిర్మాణం,సీసీటీవీ కెమెరాల విస్తరణ,డ్రోన్ నిఘా,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, బ్యారికేడింగ్,పార్కింగ్ ప్రణాళిక,ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు,మహిళలు, చిన్నారులు,వృద్ధుల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. అదేవిధంగా పుష్కరాల సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్ నిర్వహణ,విపత్తు నిర్వహణ బృందాల సిద్ధత, అగ్నిమాపక,వైద్య, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం, తాగునీరు, లైటింగ్,పారిశుద్ధ్యం, తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక కేంద్రాలు,సమాచార వ్యవస్థల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి పోలీస్ యూనిట్ ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని,అన్ని శాఖలతో సమన్వయం పెంపొందించి భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పుష్కరాలను అందించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్,అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్,నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ప్రకాశ్,వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, మల్లేష్,ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, గోదావరి పరివాహక ప్రాంతాలకు చెందిన సీఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

## ఉచిత జర్మన్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగావకాశాలు

నిజామాబాద్, జూలై 25 (ప్రజా కలం): విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం శుభవార్త తెలిపింది. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో జర్మనీలో ఉద్యోగాల కోసం ఉచిత జర్మన్ భాషా శిక్షణ అందించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి శ్రీమతి వేల్పుల విజేత తెలిపారు.



ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం.. ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, నర్సింగ్ కోర్సులు పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ అభ్యర్థులు సంబంధిత డిప్లొమా లేదా డిగ్రీ పూర్తి చేసి, కనీసం ఏడాది అనుభవం కలిగి ఉండాలి. వారి వయస్సు 43 సంవత్సరాల లోపు ఉండాలి.

నర్సింగ్ విభాగంలో బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్, జీఎన్ఎం ఉత్తీర్ణులు అర్హులు. బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ అభ్యర్థులు ఫ్రెషర్స్ అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. జీఎన్ఎం అభ్యర్థులకు కనీసం మూడేళ్ల క్లినికల్ అనుభవం ఉండాలి. నర్సింగ్ అభ్యర్థుల వయస్సు 22 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలి.

అర్హులైన అభ్యర్థులు విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాలు, సంబంధిత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ (ఉన్నట్లయితే), బయోడేటా ప్రతులతో కలిసి ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు కార్యాలయ పనివేళల్లో జిల్లా ఉపాధి కార్యాలయం, నిజామాబాద్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

ఆగస్టు తొలి వారంలో నిజామాబాద్‌లోనే జర్మన్ భాషా శిక్షణ ప్రారంభం కానుంది. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు బీ2 స్థాయి జర్మన్ భాషా ప్రావీణ్యం కల్పిస్తారు. అనంతరం అర్హతలు సాధించిన వారికి టామ్‌కామ్ ద్వారా జర్మనీలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు జర్మనీ నిబంధనల ప్రకారం ఆకర్షణీయమైన వేతనం, ఆరోగ్య బీమా, వీసా సహాయం, వార్షిక సెలవులతో పాటు ఇతర ఉద్యోగ సంబంధిత సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయం, నిజామాబాద్‌ను కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి వేల్పుల విజేత సూచించారు.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామాతో

# యావత్ భారత విద్యార్ధి లోకం తొలివిజయం...

## అంబర్పేట్ సిపిఎం నాయకులు మహేందర్

అంబర్పేట్ జూలై 25(ప్రజాకలం న్యూస్)

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో యావత్ భారత విద్యార్థిలోకం ప్రజా ఉద్యమం తొలి విజయం సాధించిందని అంబర్పేట్ నియోజకవర్గ సిపిఎం నాయకులు మహేందర్ పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కేంద్రంలోని బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలు, దళితులపై దౌర్జన్యాలు, రైతులపై లాఠీచార్జీలు, విద్యార్థులపై లాఠీచార్జి బాష్పవాయు ప్రయోగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రపూరిత విధానాలన్నిటిపై విద్యార్థి లోకం చేసిన పోరాటం నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బొంద పెట్టెందుకు దోహదపడుతుందని మహేందర్ అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్,ప్రభుత్వ అధికారులు, పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని అనేక అరాచకాలకు ఒడిగట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి విద్యార్థుల చేసిన ఉద్యమం రుచి చూపించారని అన్నారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తో ఈ ఉద్యమం ఆగదని నీట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అప్పటివరకు ఉద్యమాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు. రాబోయే కాలంలో మహిళలు,కర్షకులు,కార్మికులు, విద్యార్థులు,రైతులు కేంద్రంలోని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వ రాక్షస పాలన వారి విధానాలపై కలిసికట్టుగా చేసే పోరాటాలు విజయం సాధిస్తాయని మహేందర్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ ఐటీఐల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎఫ్‌డీఎస్




ఉరవకొండ, జులై 25 (ప్రజా కలం):

జిల్లాలోని పలు ప్రైవేట్ ఐటీఐ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) ఆరోపించింది. అక్రమాలకు పాల్పడుతున్న కళాశాలలపై తక్షణమే తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కన్వీనర్ రాయప్పరెడ్డికి వినతిపత్రం అందజేసింది. ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం సిద్దు మాట్లాడుతూ.. అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం, అసలు విద్యా ధ్రువపత్రాలను స్వాధీనం చేసుకుని తిరిగి ఇవ్వకుండా వేధించడం, సరైన తరగతులు నిర్వహించకపోవడం, ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, ప్రాక్టికల్ శిక్షణ సౌకర్యాలు కల్పించకపోవడం, అర్హత లేని అధ్యాపకులతో బోధన కొనసాగించడం వంటి అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జిల్లా కమిటీకి అందిన ఫిర్యాదుల ఆధారంగా ఈ అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న యాజమాన్యాలపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల నుంచి తీసుకున్న అసలు ధ్రువపత్రాలను వెంటనే తిరిగి ఇవ్వాలని, అక్రమంగా వసూలు చేసిన ఫీజులను రీఫండ్ చేయాలని, నాణ్యమైన సాంకేతిక విద్య అందేలా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు ఆరోపిస్తున్న శ్రీవెంకటేశ్వర ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వన్నప్పపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ కోరింది.ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే విద్యార్థులను సమీకరించి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం సిద్దు హెచ్చరించారు.

# గుట్ట నూతన ఇన్స్పెక్టర్ సురేష్ కి సన్మానం.

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషనకు నూతనంగా నియమించబడిన ఇన్స్పెక్టర్ సురేష్ ని నేడు సిపిఐ స్థానిక నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెల్పడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు శాంతియుతంగా జీవించడానికి పోలీస్ లు పార్టీలు కలిసి పనిచెయ్యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,లెనిన్ నగర్ కమిటీ కార్యదర్శి సాయిలు, కోశాధికారి సదానంద్, యువజన సంఘం నాయకులు ప్రవీణ్,వంశీ,కీర్తి,శాఖ కార్యదర్శులు సహాదేవ్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, రమేష్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ వి గ్రీన్ స్టోన్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో మోసాలు

**-నమ్మితే నట్టేట ముంచుతున్న వైనం**

**-ఇంకా ఎన్నాళ్ళు ఈ మోసగల ఆటలు**

**-అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటి**

**- నడిరోడ్డుపై ధర్నా రాస్తారోకో చేస్తాం అంటున్న బాధితులు**



**సంగారెడ్డి జులై 25 (ప్రజా కలం ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా కంగిటి తడకల్ మండలంలో ఎస్ ఎస్ వి గ్రీన్ స్టోన్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో మోసాలు. నమ్మితే నట్టేట ముంచుతున్న ఫామ్ లాండ్స్ నారాయణఖేడ్ లోని విచ్చలవిడిగా ఫార్మ్ ల్యాండ్ మోసాలు హైదరాబాద్ నుంచి ప్రజలను తీసుకువచ్చి మోసాలకు గురి చేస్తున్న వైనం. తక్కువ ధరలకు భూములు అంటూ గుంటల చొప్పున అమ్ముతూ మోసాలు చేస్తున్నారు. అమాయక ప్రజలకు బోల్తా కొట్టిస్తున్నారు. ఎస్ ఎస్ వి గ్రీన్ స్టోన్ ఇన్ఫ్రా అమాన్య ఫార్మ్స్ మోసాలు అంతా ఇంతా కాదు అమాయక ప్రజలను హైదరాబాద్ పటాన్ చెరువు నుంచి తీసుకువచ్చి కంగ్టి మండలంలో ఉన్నటువంటి ఫార్మ్ ల్యాండ్ భూములను చూపిస్తామని వచ్చి చూపించాక మీరు బుక్ చేసుకోవాలి అని చెప్పగా నేను మళ్ళీ బుక్ చేసుకుంటామని వాళ్ళు చెప్పారు. మీరు బుక్ చేసుకుంటే చేసుకోండి మేము మళ్లీ బుక్ చేసుకుంటామని చెప్పారు.

చెప్పడమే శాపంగా మారింది. ఎస్ ఎస్ వి ఫార్మామ్ యాజమాన్యం అక్కడ ల్యాండ్ వద్ద దంపతులను వదిలిపెట్టి వెళ్లిపోయారు. అక్కడ ఎవరూ లేరు ఆ ప్రాంతంలో వీరికి ఎవరూ తెలియదు లబోదిబోమంటూ ఆటోను పట్టుకొని పిట్లం వెళ్లి పిట్లం నుండి హైదరాబాద్ వెళ్ళిపోయారు. ఎస్ ఎస్ వి ఫార్మ్మాన్ అరాచకాలు అంతా ఇంతా కాదు కొత్త కొత్త ప్లాన్లతో కొత్త మోసాలు చేస్తూ అమాయక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి వెంచర్లపై చర్యలు తీసుకోవాలని బాధితులు వాపోతున్నారు. కంగ్టి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని అంతేకాకుండా నాగలిగిద్ద కంగ్టి మండలలో ఎస్ ఎస్ వివి ఫార్మ్ లాండ్స్ ఉన్నాయి. మేమే కార్లలో తీసుకెళ్తాం మధ్యాహ్నం భోజనం పెడతాం నచ్చితే ప్లాట్లు తీసుకోవచ్చు అని చెప్పి నారాయణఖేడ్ కు తీసుకువచ్చి



వదిలిపెట్టడం ఇదేంటంటూ ప్రజలు వాపోతున్నారు. బుక్ చేసుకుంటే మంచిది లేదంటే వదిలిపెట్టి వెళ్లిపోవడమే ఈ అమాయకులను ఎందుకు తీసుకొస్తున్నారు. వీరికి ఈ ప్రాంతం రేట్లు ఎలా ఉన్నాయి అన్నది తెలియదు. వాళ్లకు ఇదే ఆసరాగా చేసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గుంటల భూములంటూ కొత్త బోర్లు కొత్త జెండాలతో చూపించి మోసాలు చేస్తున్నారు. అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలి. మీరు డబ్బులకు కక్కుర్తి పడి రిజర్వేషన్లు చేస్తున్నారు. కానీ అమాయక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక ప్రజలు మోసపోకుండా చూడవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని పలువురు కోరుతున్నారు. మోసగాలపై అధికారులు చర్యలు తీసుకోకుంటే ధర్నా రాస్తారోకో చేస్తామని బాధితులు తెలిపారు.



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ**

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**

రంగారెడ్డి జిల్లా, జులై 25,(ప్రజా కలం)

నీట్ పరీక్ష లీకేజీ సంఘటనలో దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు చేపట్టిన అలుపెరగని పోరాటానికి దిగివచ్చి రాజీనామా చేసిన కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఈ దేశ ప్రజాస్వామ్యం సాధించిన విజయమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యాశాఖను అవినీతి కూపంలోకి నెట్టిన కేంద్ర మంత్రి ఎట్టకేలకు ప్రజా పోరాటానికి తలొగ్గి రాజీనామా చేయడం యువత సాధించిన అపురూప విజయమని అన్నారు. ఈ పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ, ఈ పోరాటంలో స్వయంగా పాల్గొని విద్యార్థులకు నైతిక మద్దతు తెలిపిన జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల పోరాట స్ఫూర్తి తమకు ఆదర్శమని తెలిపారు. వారిచ్చిన స్ఫూర్తితో మరింత బలంగా అవినీతి కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజాపోరాటాల ద్వారా ఎండగడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు, మాజీ బడంగ్‌పేట మున్సిపల్ మేయర్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్కాజిగిరిలో తొలి ఏకాదశి శోభ..

**శ్రీవారి దివ్య దర్శనం!**

మల్కాజిగిరి,జూలై25(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుంటున్నారు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబాయి వెంకటరమణాచార్యులు స్వామి వారిని తులసీలతో,పూలతో అరటిపండ్లతో ఎంతో అత్యంత రమనీయంగా, అలంకరించారు. ఆషాడ శుద్ధ ఏకాదశి - శయన ఏకాదశి నుండి కార్తీక శుద్ధ ఏకాదశి ఉత్థాన ఏకాదశి వరకు చాతుర్మాసం(శ్రీ మహావిష్ణువు యొక్క యోగనిద్రాకాలం) శయనకోలంలో సాలగ్రామ నారాయణుడిని దర్శనానికి తీర్చిదిద్దారు. అలాగేతొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలోని విశేష పుష్పాలంకరణలో శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారు దర్శనమిస్తున్నారు. ఆది పండుగ తొలి ఏకాదశి పర్వదినాన మల్కాజిగిరి ప్రాంత ప్రజలంతా పెద్ద ఎత్తున స్వామివారులను దర్శించుకోవడం జరిగింది.



## సోషల్ మీడియాపై సెన్సారింగ్ ఆవశ్యకత

భారతీయ సోషల్ మీడియా వేదికలపై ఇటీవలి కాలంలో నకిలీ వార్తలు, ద్వేషపూరిత ప్రసారాల వ్యాప్తి తీవ్ర రూపం దాల్చింది. మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం, ఎన్నికల సమయంలో అవాస్తవ సమాచారాన్ని వ్యాప్తి చేయడం, నకిలీ వీడియోలు మరియు డిజిటల్ మోసాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం నిత్యకృత్యంగా మారింది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు మరియు డీప్‌ఫేక్ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ ప్రముఖుల, నాయకుల పేరిట నకిలీ దృశ్యాలను సృష్టించి తీవ్రమైన సామాజిక అశాంతికి దారితీస్తున్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా వాట్సాప్, ఎక్స్, ఫేస్‌బుక్ వంటి మాధ్యమాలలో క్షణాల్లో షేర్ చేయడం వల్ల శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ఈ రకమైన అసత్య ప్రచారాలు ప్రజాస్వామ్య వ్యవస్థల విశ్వసనీయతను, పౌరుల మధ్య ఉన్న పరస్పర నమ్మకాన్ని దెబ్బతీస్తూ సామాజిక సామరస్యానికి పెద్ద సవాలుగా పరిణమించాయి.

అంతర్జాల విప్లవం మానవ సమాచారాన్ని, భావవ్యక్తీకరణను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్ళినప్పటికీ, నియంత్రణ లేని సోషల్ మీడియా వేదికలు నేడు సమాజానికి భద్రతా సవాలుగా మారాయి. భావ ప్రకటన స్వేచ్ఛకు వేదికలుగా ప్రాచుర్యం పొందిన ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు క్రమంగా ద్వేషపూరిత ప్రసారాలు, అవాస్తవ ప్రచారాలు, సైబర్ నేరాలు, మానసిక ఆరోగ్య విచ్ఛిత్తికి కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ ప్రతికూల ప్రభావాలను నివారించేందుకు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు సోషల్ మీడియాపై కఠినమైన నియంత్రణలు, సెన్సార్‌షిప్ నిబంధనలు విధిస్తున్నాయి.



అభివృద్ధి చెందిన దేశాలు ప్రధానంగా యువత మానసిక ఆరోగ్యాన్ని, జాతీయ భద్రతను రక్షించే లక్ష్యంతో ఈ సెన్సార్‌షిప్ విధానాలను రూపొందిస్తున్నాయి. 16 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు సోషల్ మీడియాను పూర్తిగా నిషేధిస్తూ ఆస్ట్రేలియా చారిత్రాత్మక చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు వయస్సు నిర్ధారణ ప్రక్రియను అమలు చేయడంలో విఫలమైతే భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఫ్రెంచ్ పార్లమెంట్ కూడా 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నియంత్రించే దిశగా ఆమోదం తెలిపింది. ఆస్ట్రియా, జర్మనీ, గ్రీస్ వంటి ఐరోపా దేశాలు కూడా పిల్లలకు డిజిటల్ వినియోగ పరిమితులు విధిస్తున్నాయి.

యూరోపియన్ యూనియన్ తమ ప్రసిద్ధ డిజిటల్ సేవల చట్టం ద్వారా ఆన్‌లైన్ వేదికలపై కఠిన నిఘా ఉంచుతోంది. హానికరమైన అశ్లీల దృశ్యాలు, హింసను ప్రేరేపించే పోస్టులు, డిజిటల్ మోసపూరిత సమాచారాన్ని తక్షణమే తొలగించాలని సాంకేతిక సంస్థలను ఆదేశిస్తోంది. విఫలమైతే ఆయా సంస్థల ప్రపంచవ్యాప్త వార్షిక ఆదాయంలో 6 శాతం వరకు జరిమానా విధించే అధికారాన్ని ప్రభుత్వాలకు కల్పించింది. బ్రిటన్ సైతం ఆన్‌లైన్ సేఫ్టీ యాక్ట్ ద్వారా సైబర్ బుల్లీయింగ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తి చెందకుండా ప్లాట్‌ఫారమ్‌లకు చట్టబద్ధమైన బాధ్యతను అప్పగించింది.

అమెరికాలోనూ డజన్ల కొద్దీ రాష్ట్రాలు సోషల్ మీడియా సంస్థలపై వయస్సు నిర్ధారణ, తల్లిదండ్రుల అనుమతి, అల్గారిథమ్ నియంత్రణలను తప్పనిసరి చేశాయి. అనంతమైన స్క్రోలింగ్, నోటిఫికేషన్ల ద్వారా పిల్లలను బానిసలుగా మార్చే అల్గారిథమ్‌లను అడ్డుకోవడానికి ఈ చట్టాలు ఉపయోగపడుతున్నాయి. అదనంగా, విదేశీ ప్రభుత్వాల జోక్యం, సమాచార చోరీ ఆరోపణల నేపథ్యంలో జాతీయ భద్రతా కారణాలతో టిక్‌టాక్ వంటి యాప్‌లపై ఆంక్షలు విధించాయి. నిరంతరం వ్యసనపరులుగా మార్చే రీల్స్, షార్ట్స్ వీడియోల అల్గారిథమ్‌లను అడ్డుకునేలా చట్టబద్ధమైన నియంత్రణ సాధనాలను అభివృద్ధి చేస్తున్నాయి.

చైనా, సింగపూర్ వంటి ఆసియా దేశాలు సైబర్ సార్వభౌమాధికారం పేరుతో సమాచార మార్పిడిపై డిజిటల్ గోడలు నిర్మించాయి. జాతీయ భద్రత, సామాజిక సామరస్యం దెబ్బతినకుండా ఉండేందుకు కఠినమైన ఫైర్‌వాల్ వ్యవస్థల ద్వారా విదేశీ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రిస్తున్నాయి. ఏఐ ద్వారా నకిలీ వార్తలు, ద్వేషపూరిత కంటెంట్ వ్యాప్తి చెందకుండా ప్రతి పోస్టును క్షణాల్లో తనిఖీ చేసే సాంకేతిక వ్యవస్థలను ఈ దేశాలు వినియోగిస్తున్నాయి. ఈ విధమైన కఠిన సెన్సార్‌షిప్ ద్వారా పౌరుల డిజిటల్ భద్రతను సుస్థిరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ సెన్సార్‌షిప్ చర్యలు భావప్రకటన స్వేచ్ఛను దెబ్బతీస్తాయని పౌర హక్కుల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ స్పేస్‌లో పూర్తి స్థాయి నిషేధాలు విధించడం వల్ల పౌరుల గోప్యతకు భంగం కలిగే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అయినప్పటికీ, డిజిటల్ యుగంలో భావ స్వేచ్ఛను కాపాడుతూనే, వ్యక్తిగత భద్రత, సామాజిక శ్రేయస్సును కాపాడే సరికొత్త సమతుల్యత కోసం ప్రగతిశీల దేశాలు ఈ కఠిన మార్గాన్ని ఎంచుకుంటున్నాయి.

**(హెచ్.ప్రతాప్)**

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com